
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 31, అక్టోబర్, 2023 | 16 పేజీలు


# నేడు మిర్యాలగూడకు సిఎం కెసిఆర్ రాక

ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

బహిరంగ సభను విజయవంతం చేయాలి, ఏర్పాట్లను పరిశీలించిన

మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



2 లో..

మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త: మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఈనెల 31న మధ్యాహ్నం 2గంటలకు జరగనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు బిఅర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరై ప్రసంగించనున్నారు. బహిరంగ సభ జరగనున్న స్థలంలో ఏర్పాట్లను మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థతో కలిసి సోమవారం పరిశీలించారు. సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వారు పేర్కొన్నారు. బహిరంగ సభ జరిగే ప్రదేశంలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా భారీగా ఏర్పాటు




## ఇక కాంగ్రెస్‌తోనే

# ప్రయాణం




2 లో..

తెలంగాణ జనసమితి నిర్ణయం

పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ హామీ

బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యం అంటున్న

ప్రభాతవార్త సూర్యాపేట: రాజకీయ సమీకరణాలు ఏ క్షణాన ఏలా మారుతాయో ఎవరు ఊహించలేరు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒకవైపు పొత్తులు మరొవైపు ఎత్తులకు పైఎత్తులు మార్పులు చేర్పులు ఊపందుకున్నాయి. పార్టీల్లో చేరికల ప్రక్రియ కొనసాగుతుంది. కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు కుదిరినప్పటికి కెటాయించిన నాలుగు సీట్లపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొపేసర్ కొదండరాంతో కాంగ్రెస్ అగ్రనేతలు జరిపిన చర్చలు సఫలమైయ్యాయి. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణం చేస్తామని ప్రొపేసర్ కోదండరాం సోమవారం హైద్రాబాద్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే.



## తుంగతుర్తి కాంగ్రెస్‌లో

# అయోమయం

**నిరాశతో "చెయ్యి"జారుతున్న పార్టీ శ్రేణులు**

మోత్కూరు, ప్రభాతవార్త : తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంత వరకు ఎవరో తెలియకపోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ, నిరాశకు దారితీస్తుంది. గతంలో 2018,2014 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అభ్యర్థులను 2014 ఎన్నికల్లో రెండు రోజుల ముందు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. దీనితో పార్టీ ప్రచారం చేసుకోలేక తీవ్ర నిరాశకు లోనయ్యారు.

2లో...




# ఇక కాంగ్రెస్‌తోనే ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా పరిపాలన అందించేందుకు తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రభుత్వ నియంతృత్వ పోకడలను అరికట్టేందుకు కాంగ్రెస్ కలిసి పనిచేయనున్నట్లు కొదండరాం స్పష్టం చేశారు. తెలంగాన జన సమితి 2018మార్చి 31న ఏర్పాటు చేశారు. అదే సంవత్సరం ఏప్రిల్ 29న హైద్రాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో అధికారికంగా ప్రకటించారు. నాటి నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరు సాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ జనసమితి ఎన్నో పోరాటాలను నిర్వహించింది. నేటికి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. కొదండరాం మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారు. యువతను, ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో ఆయన ఎంతగానో కృషి చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొంత మేరకు యూత్ నేటికి తెలంగాణ జనసమితి వెంటే ఉన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో తెలంగాణ జనసమితి నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరు సాగించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. మొదటి నుండి ప్రజల, యువత సమస్యల పరిష్కారంలో సాధ్యమైన మేరకు చొరవ చూపినందున కొంత యువత ఓట్ల బ్యాంకును టిజెఎస్ కలిగి ఉంది. దీంతో ఎన్నికల్లో కొంత ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో తెలంగాణ జనసమితి కమిటీలు ఉన్నాయి. పార్టీపరమైన కార్యక్రమాలకు పిలుపునిచ్చినప్పుడు ముందు ఉండి విజయవంతం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, తెలంగాణ జనసమితి కలిసి ఎన్నికల్లో ప్రయాణం చేయాలని నిర్ణయించుకుని కొంత కాంగ్రెస్‌కు లబ్ధి చేకూరే అవకాశాలు లేక పోలేదు. విద్యావంతులు, విద్యార్థులు, నిరుద్యోగులు కొంత శాతం తెలంగాణ జనసమితికి అనుకూలంగా ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే టిజెఎస్‌కు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ పదవులు కూడా ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ అధినాయకత్వం హామీ ఇవ్వడంతో కాంగ్రెస్‌తో కలిసి పనిచేసే అందుకు నిర్ణయించుకున్నారు. వామపక్షాలు, టిజెఎస్ పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి ముందుకెళ్లితే ఎన్నికల్లో లబ్ధి చేకూరే అవకాశం లేకపోలేదు. గెలుపు, ఓటములను అటూ ఉంచితే ఓట్ల శాతం పెరగనుంది. ఏది ఏమైనప్పటికి కాంగ్రెస్, టిజెఎస్ పొత్తు శుభపరిణామమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తునా న్నరు. ఉమ్మడి నల్లగొండ జిలా ్లలో 12 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశ్వీరాద సభలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్నాయి. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, ఆలేరు, మునుగోడు నియోజకవర్గాలో సభలు నిర్వహించారు. ఎన్నికల శంఖరావం పూరించారు. ప్రచారం బిఆర్ఎస్ అభ్యర్థులు దూసుకపోతున్నారు. కాంగ్రెస్ 12 నియోజకవర్గాల్లో 9నియోజకవర్గాలో అభ్యర్థులను ప్రకటించింది. మరో మూడు నియోజకవర్గాలు ప్రకటించాల్సి ఉంది. అభ్యర్థులను ప్రకటించిన నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచార హోరు పెంచారు. బిజెపి మాత్రం కేవలం నాలుగు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన 8 నియోజకవర్గాలో ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. సూర్యాపేటలో బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు గత వారం రోజులుగా ప్రచారం చేస్తున్నారు. బిజెపితో జనసేన పొత్తు కుదిరితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిగిలిన 8నియోజకవర్గాలల్లో బిజెపి అభ్యర్థులను ప్రకటించే అవకాశం కన్పిస్తుంది. రెండు రోజుల్లో బిజెపి, కాంగ్రెస్ మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించనుంది.

# నేడు మిర్యాలగూడకు సిఎం కెసిఆర్ రాక




(మొదటి పేజీ తరువాయి..)

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ, మిర్యాలగూడ రూరల్, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల నుండి 70వేలకు పైగా పార్టీ శ్రేణులు ప్రజలు స్వచ్ఛందంగా సభకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. బహిరంగ సభకు వచ్చే దారులలో సభ జరిగే ప్రదేశం వద్ద ఎటు చూసినా గులాబీ దళపతి కటౌట్లు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద, రాజీవ్‌చౌక్ నుండి అర్టీసి బస్టాండ్, శంకుతల టాకీస్, హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి వరకు గులాబీ ప్లెక్సీలు, కటౌట్లతో ఏర్పాటు చేయడంతో మిర్యాలగూడ ప్రాంతం గులాబీమయంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 31న మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. 2014 నుండి 2023 వరకు నియోజకవర్గంలో 2959 కోట్ల 74లక్షల రూపాయలతో అభివృద్ధి కొనసాగించేందుకు మరోసారి అశీర్వదించాలని భాస్కర్‌రావు కోరారు.

## గౌడ కులస్థుల ఐక్యతను చాటుకోవాలి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

గౌడ కులాస్థుల ఐక్యతను చాటుకోవాలని సుద్దాల రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ కులాస్థుల సభ్యత్వ నమోదు జిల్లాలో 355 మంది పొందగా నెలలో అందరి సహకారంతో 500ల మందికి సభ్యత్వాన్ని చేయడానికి కృషి చేస్తానన్నారు. గౌడ కులాస్థులలో చాలా మంది ఆర్థికంగా వెనుకబడగా వారిని గుర్తించి వారికి అండగా నిలుస్తూ పలు సామాజికా కార్యక్రమాల్లో గోపా బాగస్వామ్యాన్ని చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు గోపా రాష్ట్ర, జిల్లా కమిటి సభ్యులు అమరగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని సత్యనారాయణగౌడ్, గుమ్మడి రాజేశ్వర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గోపా మెట్‌పల్లి మండలాధ్యక్షుడిగా సుద్దాల రాజేశ్వర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా గుండవేని ప్రణయ్‌గౌడ్, గుగ్గిల్ల నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి అరుణ్‌గౌడ్, కోశాధికారిగా మోత్కూరి రవీంధర్‌గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా జుంగుల వెంకటేశ్‌గౌడ్, సుద్దాల హారీక, సంయుక్త కార్యదర్శులుగా పోతుగంటి విక్రమ్‌గౌడ్, ఏనుగందుల ప్రసన్నగౌడ్, కార్యవర్గ సభ్యులు సుద్దాల భానుప్రసాద్, మదాస్తు అనూష, మామిడిపల్లి రమేష్, పుల్లూరి కృష్ణవేని, చెర్లపల్లి అభినవ్‌గౌడ్, పోతుగంటి ఆనంద్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా బత్తిని జగదీశ్వర్‌గౌడ్, కోటగిరి నర్సయ్యగౌడ్, పుల్ల వెంకటేశ్వరులను ఎన్నుకున్నారు. కాగా నూతనంగా ఎన్నికైన గోపా మండల కార్యవర్గ సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. వీరి ఎన్నికల పట్ల గౌడ కులాస్థులు, ప్రజాప్రతినిధులు, గీతాకార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి రాజయ్యగౌడ్, దుర్గం శ్రీనివాస్‌గౌడ్, రాగుల స్వప్నగౌడ్, బాలసాని సత్తయ్యగౌడ్, తిరుమల సదాశివ్, భూమయ్యగౌడ్, పాల్గొన్నారు.



## తరుగు లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలని తహసీల్దార్‌కు వితని

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ తహసీల్దార్ వీర్‌సింగ్‌కు రైతులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి పంటను తప్పతాళ్ళు పేరుతో దోపిడి చేయడంను ఆరికట్టాలన్నారు. కొనుగోలు సమయంలో ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం కొనుగోలు జరిపి రైతులను నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ మండలాధ్యక్షుడు కల్లెడ మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉఆపధ్యక్షుడు కాసరం భూమరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ క్యాతం మల్లారెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గడ్డం సత్యనారాయణ, పన్నాల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పయనమెటు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా పయనం ఎటు...మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చురుకుగా కార్యాకాలాపాలు చేసే ఖుతుబ ోద్దిన్‌ను గమనించిన కాం గ్రెస్ పెద్దలు మెట్‌పల్లి పట్ట ణాధ్యక్షుడిగా బాధ్యతలు అప్ప గించారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఖు తుబోద్దిన్ ఆయన ఆధ్వర్యంలో పలువురిని భారీగా కాంగ్రెస్ పార్టీలో చేర్పించి కాంగ్రెస్ బలోపేత దిశగా కృషి చేశారు. కాగా సుమారు రెండు సం వత్సరాల పైబడి నుండి కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు కావడంతో టిపిసిసి డెలిగేట్ మెంబర్ సుజిత్‌రావు శిష్యుడిగా పేరుగాంచి ప్రభుత్వ పనితీరును ఎండగట్టి పలు అభివృద్ధి పనులకు ప్రారంభానికి కృషి చేశాడు. కాగా ఎమ్మెల్యే ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ జువ్వాడి నర్సింగరావుకు కేటాయించడంతో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ సందిగ్ధంలో పడ్డాడు. కాగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పయనం ఎటు అని పట్టణంలో చర్చనీయాంశమైంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిపి ఆడేపు రాజేశం, వార్డు మెంబర్ బండారి శ్రీనివాస్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర ఎనివాస్, ఎల్కలపల్లి సర్పంచ్ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, పర్శవేణి శ్రీనివాస్, వాసుదేవ రావు ఆధ్వర్యంలో ఉమ్మడి రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఎంపిపి ఆడేపు రాజేశం, ఎల్కలపల్లి 2వ వార్డు మెంబర్ బండారి శ్రీనివాస్ పటేల్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ పాలన చేస్తున్న బిఆర్ఎస్ పార్టీపై విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులుగా మారి ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. ఇక బిఆర్ఎస్‌కు చరమ గీతం పాడాలని, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరంను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 118మందికి కంటి పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేయగా 58మందిని అపరేషన్ నిమిత్తం మొదటి విడుతగా 30 మందిని కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. రెండవ విడతలో 28మందిని పంపించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి తెలిపారు. కాగా ఇట్టి వైద్య శిబిరంకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్, ఎంపిపి జాజాల భీమేశ్వరి జగన్‌రావు, గ్రామ సర్పంచ్ సోమ ప్రభాకర్, సెక్రటరి రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, సభ్యులు నాంపల్లి రమేష్, గడ్డం శేఖర్, బోనగిరి భూమేష్, గురుడు శ్రీకాంత్, ఉపసర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్**

**దేవరకొండ ప్రభాతవార్త:**

గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ ఆరోపించారు. సోమవారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నక్కల గండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చొని ప్రాజెక్టు పూర్తి చేస్తానన్న హామీ అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే తదితర ఇచ్చిన ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదన్నారు. డిండి ప్రాజెక్టులోకి శాశ్వతంగా నీళ్లు వచ్చే విధంగా జీవో విడుదల చేయాలని, దేవరకొండను జిల్లాగా ప్రకటించి గిరిజన జిల్లాగా గుర్తించాలని డిమాండ్ చేశారు. దేవరకొండలో నేడు జరిగే బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్న సీఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలపై దేవరకొండ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యులు బోడ శ్రీశైలం, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్దా భాస్కర్, డిండి సోషల్ మీడియా కన్వీనర్ సోమిరెడ్డి రాజు, గోపి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపి అర్వింద్ సమక్షంలో పలువురి చేరిక

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని కొండస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం బిజెపి బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎంపి అర్వింద్ ధర్మపురి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎంపి అర్వింద్ పార్టీ కండువ కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.ఈ మేరకు ఎంపి అర్వింద్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపిలో చేరుతున్నారాని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి బిజెపిలో చేరుతున్నారాని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డా.జెఎన్.వెంకట్, కాటిపెల్లి సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లెక్చరర్‌ను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌ను తొలగించాలి

## ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘం డిమాండ్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 30:*

మహిళా లెక్చరర్‌ను లైంగికంగా వేదింపులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్‌ను సర్వీస్ నుంచి తొలగించాలని సోమవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఐద్వా నాయకురాలు కారంపూడి ధనమ్మ మాట్లాడుతూ బాధ్యతయుతమైన ప్రిన్సిపాల్ పదవిలో ఉండి విద్యాబుద్దులు చెప్పే మహిళా అధ్యపకరాలు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం లైగింకంగా వేదిస్తూ మానసిక శోభకు గురి చేయడంతో సదరు అధ్యాపకురాలు ఇదే విషయంపై ఇంటర్ బోర్డు కార్యదర్శి విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు చేశారని, ఇదే విషయంపై హాలియా పోలీస్ స్టేషన్‌లో సదరు ప్రిన్సిపాల్‌పై ఎఫ్ఐఆర్ కాపీ నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో కోదాడలో గిరిజన మహిళలను వేదింపులకు గురి చేస్తే అక్కడి కేసు నమోదు చేయడంతో బదిలీపై ఇక్కడికి వచ్చినా, ఇక్కడ కూడా అదే విధంగా ప్రవర్తించడం, మహిళల పట్ల చులకన భావంతో చూస్తూ లైగింక వేదిస్తున్న ప్రిన్సిపాల్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు కోరే రమేష్, అలేటి చందు, రేవతి, పూజిత, కలాం, భవాని, కోటేశ్వరీ, అంజలి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.




# మాదిగల విశ్వరూప సన్నాహక సదస్సుని జయప్రదం చేయండి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 30:*

నవంబర్ 5వ తేదీన హాలియా మున్సిపాలిటీ 4వ వార్డు ఎస్సీ కాలనీలో నిర్వహించే మాదిగల విశ్వ రూప సన్నాహక సదస్సును జయ ప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ అడెపు నాగార్జున పిలుపునిచ్చారు. సోమ వారం హాలియాలో ఎమ్ఆర్‌పీఎస్, ఎమ్ఎస్‌పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 18వ తేదీన హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభని లక్షలాది మంది మాదిగల ప్రజలతో విజయవంతం చేయుట కోసం నవంబర్ 5వ తేదీన హాలియాలో నిర్వహిస్తున్న సదస్సును నిర్వహిస్తున్నట్లు ఇట్టి సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు నియోజకవర్గంలోని మాదిగలు, ఉపకులల ప్రజలు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్, గడుసు సైదీష్‌మాదిగ, పోలేని యాదయ్య, ఏర్పుల వెంకటయ్య, గార్లపాటి ప్రసాద్, అందుగుల రాజీవ్, మనీ, జానీ, పులిమాల శంకర్, గార్లపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి గెలుపుతోనే తెలంగాణ అభివృద్ది

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బిజెపి అసెంబ్లీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం తనకు ప్రజా సేవ చేసే అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరుతూ గూడూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే భువనగిరిలో ఐటి పరిశ్రమను ఏర్పాటు చేయిస్తానన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత నిధులతో భవనం కట్టిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బోయపల్లి నర్సిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ముష్కె సత్యనారాయణరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, కొలను లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, తిరుమణి నర్సింహా, బానోతు సోములాల్, మహిపాల్ రెడ్డి, రవీందర్, భూషణ్, ముత్యంరెడ్డి, భాస్కర్, ప్రవీణ్ తదితరులున్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన గూడూరు యువజనులు

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*




నిరుద్యోగ యువత పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని నిరసిస్తూ గూడూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తూర్పునూరి బాలరాజు, బింగి నర్సింహా, బాషబోయిన సురేష్, వనం నవీన్, శ్రీకాంత్, శివసూర్య, జాన వేణుగోపాల్, బింగి రమేష్, సురేష్, ప్రభాకర్, జెరిపోతుల వరుణ్, గుండె మహేష్, ఆంకర్ల చందు, కేశవరెడ్డి, బద్దం సాయి, శంకర్‌రెడ్డి, సిల్వేరు అరుణ్, రవి, హర్షవర్ధన్, చందు, వినయ్, కిషోర్, రాకేష్, మధుసూదన్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రఎస్ నాయకులు శ్రీనివాస్, నిఖిల్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, సారపు కృష్ణ, శ్రీణు, కొండల్, శ్రీరాములు తదితరులున్నారు.

# గడప గడపకి బిజెపి గుండె గుండెకు శ్రీనన్న

*తిప్పర్తి,అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతీ గడప గడపకు బిజెపి కార్యక్రమంలో ప్రజల సమస్యలు వింటూ భరోసా కల్పిస్తూ బిజెపి అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకి న్యాయం చేస్తారని బిసి నాయకుడిగా నాకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరడం జరిగింది.



**కమలం పువ్వు గుర్తుకే మన ఓటు**

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్**

తిప్పర్తి మండల అధ్యక్షులు వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రవి, బ్రహ్మాచారి, ధర్నా పైన గంగాధర్ మామిడిరాజు, బూత్ అధ్యక్షులు దాసరినాగరాజు, సింగం రవి, కోపాకుల దాసు, శ్రీను, జల రమేష్, వజ్జ మహేష్, జక్కల శ్రీకాంత్, సతీష్, సింగం బీమ్, నాగరాజు, శ్రవణ్, చదర్పల్లి ప్రవీణ్, లింగప్రసాద్, వంశీ,పవన్, చరణ్, నరసింహా, కోటేష్, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సాధ్యం : కుందూరు జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 30:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఎమోసపూరిత హామీలను నమ్మవద్దని వచ్చే ఎన్నికల్ల కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు, పిల్లి అంజ నేయులు జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీను, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, ముక్కమాల సర్పంచ్ నరేందర్‌రావు, యడవల్లి రంజిత్, అన్వ రుద్దీన్, పోలే మధుసూదన్, మోటమర్రి సురేందర్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బద్దం సుధీర్

## నిరుపేద మైనార్టీ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

*తిప్పర్తి,అక్టోబర్ 30, ప్రభాతవార్త:*



మండలంలోని కాశివారిగూడెం గ్రామానికి చెందిన నురు సయ్యద్, జానీపాషా, తండ్రి నూరు మహ్మద్ 70 సంవత్సరాలు అనార్యోగ సమస్యతో మరణించడంతో స్థాని కులు మండల విధాన కాంగ్రెస్ అధ్యక్షులు విషయం తెలియ జేయడంతో వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్ తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, మండల మైనార్టీ నాయకులు ఎస్.కె.అలీ,మాజీ ఎంపిటిసి కిన్నెర అంజి, స్థానిక సర్పంచ్ రంజాన్ ఉపసర్పంచి హాలీ గ్రామ ఉపాధ్యక్షులు లతీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, గౌడ సంఘం అధ్యక్షులు తండు సతీష్ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహ్మద్ జావిద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

*మునగాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల విజయరాఘవపురం పాఠశాలలో పూర్వ విద్యార్థి కష్టమ్స్ ఆఫీసర్ సుంకర ప్రవీణ్‌కుమార్, అపర్ణ పుత్రిక చార్విక వర్మ జన్మదిన సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 62 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు సోమవారం రోజున పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు మితాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేపల్లి యశోద రమేష్, ఉపసర్పంచ్ గుండు లింగారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉడుముల సీతా ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు యాదా శ్రీనివాసరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొని సుంకర ప్రవీణ్ కుమార్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర సుభిక్షం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

## -గుంటకండ్ల సునిత జగదీష్ రెడ్డి

**సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునిత జగదీష్ రెడ్డి, ఓటర్లను అభ్యర్థించారు. సూర్యాపేట పట్టణంలోని 31వ వార్డులో కౌన్సిలర్, మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. ప్రజల శ్రేయస్సుకు, రాష్ట్రాభివృద్ధికి ఎంతో ముందుచూపు ఆలోచనతో సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రజా సంక్షేమ పథకాలు, సూర్యాపేట అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలకు తెలుసని అన్నారు.



సూర్యాపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధిని సాధించాలంటే ఎమ్మెల్యేగా జగదీష్ రెడ్డిను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డుల్లో కదిలిన గులాబీదండుతో వార్డులు గులాబీమయంగా మారియి.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో, కళ్యాని డెంటల్ క్లినిక్ కోదద, శరత్ మ్యాక్సీ విజన్ ఖమ్మం వారి సౌజన్యముతో సోమవారం నిర్వహించగా మెగా ఉచిత కంటి, దంత వైద్య శిబిరంలో దాదాపు రెండు వందలమంది పేషెంట్లకు ఉచితంగా స్కానింగ్, రక్త పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నాగుబండి నందగోపాల్, డాక్టర్ ఏటుకూరి రామారావులు శిబిరమును ప్రారంభించి నిర్వహాకులను అభినందించారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్యసేవలు అందించిన దంత వైద్యురాలు కళ్యాణికి, కంటి వైద్యులు శరత్ కుమార్‌లకు వాసవి క్లబ్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదద అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపీసీ చల్లా విజయశేఖర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ పబ్బాగీత, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మీనరసయ్య, వంగవీటి అంబరీష్, వైశ్య ప్రముఖులు వంగవేటి




రామారావు, పందిరి రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, ఒరుగంటి నవీన్, క్లబ్ సభ్యులు, హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పిలోకి కొనసాగుతున్న వలసలు

**సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:**



సూర్యాపేట పట్టణ కేంద్రంలోని జమ్మిగడ్డ 20 వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, సూర్యాపేట జిల్లా బిజెపి మైనర్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్‌ల ఆధ్వర్యంలో సుమారు 200మంది సూర్యాపేట బిఎస్పి పార్టీ ఆఫీసులో వట్టె జానయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ..గత 75సంవత్సరాలుగా అగ్రవర్ణ అహంకార నేతలకు ఓట్లు వేసి బానిసలా బతుకుతున్న బహుజనులు ఈరోజు చైతన్య వంతులై రోజు రోజుకు బహుజన వాదాన్ని గెలిపించుకోవాలని, నూటికి 95శాతం ఉన్న బహుజనులు ఓటర్లుగా మిగిలిపోకుండా మన బహుజన్ బిడ్డ వట్టె జానయ్య యాదవ్‌ను సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న నిర్ణయమే ఈరోజు బిఎస్పి పార్టీలో భారీగా జరుగుతున్న చేరికలు అని పేర్కొన్నారు.

# ఇంటాక్ హెరిటేజ్ క్విజ్‌లో రాణించిన కోదాడ విద్యార్థులు

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లోని సాలర్జంగ్ మ్యూజియంలో సోమవారం రాష్ట్రస్థాయి ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి. దీనితో వరంగల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, నల్గొండ, యాదాద్రి, సూర్యాపేట, హైదరాబాద్ జిల్లా స్థాయిల్లోని విజేతలు వచ్చి పాల్గొన్నారు. వీరికి దృశ్య, శ్రవణ పద్ధతిలో రాష్ట్రస్థాయిలో ఫైనల్స్ నిర్వహించారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు భారతీయ చరిత్ర సంస్కృతి కళల గురించి తెలుసుకోవడానికి ఈ పోటీలను నిర్వహించారు. కోదద తేజ విద్యాలయం 8వ తరగతి విద్యార్థులు సునంద్ వర్ధన్ రెడ్డి, సృజన్ గుప్తాలు ప్రతిభ కనబరిచిన ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంటాక్ కన్వీనర్ అనురాధ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటో, పుస్తకాలు బహుమతిగా అందుకున్నారు.

# ఆర్ఎంపీ కుటుంబానికి రూ25వేలు ఆర్థిక సహాయం అందజేత


**అనంతగిరి ప్రభాతవార్త:**

అనంతగిరి మండలం వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండా గ్రామానికి చెందిన ఆర్ఎంపీ బిక్షం మృతి బాధాకరమని ఆర్ఎంపి సంఘం సభ్యులు పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్ఎంపీ సంఘం ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ ఆర్ఎంపి వైద్యుల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి బాసటగా పిలబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం రాష్ట్ర నాయకులు అనంతరం బ్రహ్మం, జిల్లా నాయకులు



సరికొండ నాగరాజు, కొలిచలం వీరయ్య, తుళ్లూరి నరసింహారావు, దాచేపల్లి వీరయ్య, గరిడేపల్లి అజ్మీరు, వంగాల విక్రం రాజు, సత్యనారాయణ, నవీన్, రాంబాబు, బిక్షం, నియోజకవర్గంలో ఉన్న ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



మండలంలోని చాసిరాల గ్రామంలో సోమవారం గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. నూతన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కమిటీల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎం.నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.శివ, ఉపాధ్యాక్షులుగా నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీను, వెంకన్న, కోశాధికారి నాగరాజు, కార్యదర్శులుగా అంజి, లింగస్వామి, సత్యం, ప్రచార కార్యదర్శులుగా అశోక్, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా యాతాకుల సునీల్, ఉపాధ్యాక్షులు చేకూరి మహేష్, ప్రధాన కార్యదర్శి ఉదయ్, కోశాధికారి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి పురుషోత్తంతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు పాటు పడుతామన్నారు.

# రేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



కొత్త ఫింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో అంగవైకల్యంతో బాధపడుతున్న కల్లూరి రాముకు రూ.2వేలు ఆర్థిక సహాయం సోమవారం అందించారు. దాత కుక్కడపు సతీష్ ఈ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మండల కేంద్రంలో ఎంతో మంది వికలాంగులు ఫించన్లకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరు చేయడంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాజు, ప్రభాకర్, అంతయ్య, లింగయ్య, వీరయ్య, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రైపోర్టు ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు కలుగుతాయి

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**

కోదాడ ప్రాంతంలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం హర్షనీయమని, ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకులు జలగం సుధీర్ అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు తీసుకరావడం సరియైనదే అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2015-16 సంవత్సరంలో కోదాడ ప్రాంతంలో డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి మంత్రులకు, కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. నడిగూడెం, కోదాడ, మునగాల రెవిన్యూ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోకుండా సాధ్యమైనంత తొందరలో ప్రతిపాదన అమలులోకి వస్తే మొదటి దశలో 5వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని సుధీర్ అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మార్వో అండాలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కూరెల్ల, లింగరాజు పల్లి, తిమ్మాపురం, రాయిపల్లి, సింగారం గ్రామాలలో ఎమ్మార్వో అండాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. దళారులకు ధాన్యం తక్కువ ధరకు అమ్మి రైతులు మోసపోవద్దని, అలాగే ప్రభుత్వం మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, ఏఈఓలు క్రాంతి, సరిత, మనీషా, సీఈఓ కిరణ్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది బిక్షపతి, నరేష్, సెంటర్ ఇన్చార్జిలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ వరుస విజయాలతో చిన్నారి అగస్త్యరాం అభినందనలు

**రాజాపేట ప్రభాతవార్త:**




ప్రపంచ క్రికెట్ కప్ 2023 పోటీలలో వరుసగా ఆరు విజయాలతో భారత జట్టు ప్రత్యేకత చాటుతూ సెమి ఫైనల్‌లో స్థానం సంపాదించుకున్న సందర్భంగా రాజాపేటకు చెందిన చిన్నారి బుడమ అగస్త్యరాం తనదైన శైలిలో జట్టుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చిన్నారి అగస్త్యరాంను తాతా బుడుమ సత్యనారాయణ, నానమ్మ పద్మ, పెదనాన్న నవీన్, పెద్దమ్మ దివ్య, తండ్రి నిశాంత్, తల్లి మానస, అక్క ఆద్య విశేషంగా అలంకరణ చేసి దేశభక్తిని చాటుకున్నారు. దాదాపు నిమిషం పాటు వీడియోను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఎనలేని ప్రశంసలు వచ్చాయి. అందుబాటులో ఉన్న వస్తువులతో తయారుచేసిన ఈ వీడియో ప్రతి ఒక్కరి అభినందనలు అందుకుంది. ఆరు నెలలలోపు ఉన్న అగస్త్యరాంను విశేష కార్యక్రమాల సందర్భంగా అందుకు అనుగుణంగా తయారుచేసి దేశభక్తిని ఆధ్యాత్మిక చింతనను సమాజం కోసం ఒక ప్రత్యేక మెసేజ్‌ను అందించడంలో ఆ కుటుంబం ప్రస్తుత పరిస్థితులను అన్ని ఉపయోగించుకోవడం పట్ల ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

## పాఠశాలలో మొదలుకాని అల్పాహార పథకం

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలోని అల్పాహార పథకం ప్రారంభం కాలేదు. అల్పాహారానికి చెల్లించే డబ్బులు, వండిన వారికి చెల్లించే రూపాయలు అతి తక్కువగా ఉండడంతో ఎవరు ముందుకు రావడం లేదు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం మండలంలో ట్రయల్ రన్‌గా నాలుగు పాఠశాలలో ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. కాగా రాజాపేట మండలంలోని 26 ప్రాథమిక, 13 ఉన్నత పాఠశాలలు ఉండగా మొత్తం 39 పాఠశాలలోని వంట చేసే ఏజెన్సీలు ముందుకు రాకపోగా ఇతరులు కూడా సుముఖంగా లేరని, రోజుకు ఒక ప్రత్యేకమైన టిఫిన్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉదయం 8:45 గంటలకు అందివ్వాలని ఆదేశాలు ఉండగా ఒక విద్యార్థికి రూ.10 చొప్పున, వంట వండిన వారికి ఎందరున్నప్పటికి నెలకు రూ.2వేలు చొప్పున చెల్లిస్తామని ఉత్తర్వులు ఉండగా, పొంతనలేని ధరలు, జీతాలతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలోని అల్పాహార ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఉంది.

# తండ్రి కుంభం అనిల్ రెడ్డి గెలుపు కోసం కీర్తి రెడ్డి ఇంటింట ప్రచారం





**భువనగిరి ప్రభాతవార్త:**

తన తండ్రి ప్రజా సేవ చేయడానికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి రెడ్డి ఇంటింట ప్రచారం భోనగిరి పట్టణంలో నిర్వహించారు. 28వ వార్డు కౌన్సిలర్ కైరం కొండ వెంకటేశం ఆధ్వర్యంలో ఆజాద్ రోడ్‌లోని శ్రీరామ భక్త భజన మండలి ఆలయం లో సీతారామచంద్రులకు పూజ నిర్వహించారు. అనంతరం కీర్తి రెడ్డి పార్టీ నాయకులు కౌన్సిలర్లతో కలిసి 22, 23, 28 వార్డులలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ఫథకాలను ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతున్నాయి అని ఆమె పేర్కొన్నారు. తన తండ్రి అనిల్ కుమార్ రెడ్డి గతంలో పోటీ చేశారని, మీరంతా అండగా ఉండి ఓట్లు చేశారు కానీ ఓటమి చవి చూసాము అని, ఈసారి ఆ విదంగా కాకుండా పూర్తి మద్దతు ప్రకకటించి మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కీర్తి రెడ్డి ఓటర్లను అభ్య ర్థించారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని పరిష్కరించడానికి తమకు అవకాశం కలిగించాలని కోరారు. తాము పుట్టింది రాజకీయాలు చేస్తున్నది ఈ నియోజకవర్గంలో స్థానికులం అని, వలస వచ్చిన వారికి రెండు దఫాలుగా ఎమ్మెల్యే అవకాశాలు ఇచ్చారని, ఇక చాలు వారికి ఈ అవకాశం స్థానికుడైన అనిల్ కుమార్‌రెడ్డికి కల్పించాలని, మీసేవ చేసే భాగ్యం ఆయనకు అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రుణం తీర్చుకుందాం అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక గాలి వీస్తుందని, ఇంతకాలం ప్రజలను మభ్యపెట్టిన కేసీ ఆర్ ఆసలు రూపం బయటపడిందని, ఇక బీఆర్ఎస్ పార్టీకి చెరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ కౌన్సిలర్‌లు సల్లావుద్దీన్, కైరం కొండ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సేవాదల్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు, మైనార్టీ నాయకులు రషీద్ వినోద్, ఓవైసీ చిస్తీ, వినోద్, గుర్రాల శీను, ముత్తు, ఫయాజ్, ఎలిమినేటి సురేష్, రాజుపాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**-మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్**

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



ఆత్మకూరు(ఎం) మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన కేసీఆర్ బహిరంగ సభకు విజయవంతం చేసినందుకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లా మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని, కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ రైతులకు 5 గంటల కరెంట్ ఇస్తున్నారని స్వయంగా కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ చెప్పటం రాష్ట్ర ప్రజలు గమనించాలని, రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మళ్ళీ కాంగ్రెస్ చేతిలోకి వెళ్తే రాష్ట్రం నాశనం చేస్తారని తెలిపారు. నియోజకవర్గం కేసీఆర్ సహకారంతో, మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ప్రజలు ఆగం కాకుండా బీఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, సీనియర్ నాయకులు దూదిపాల రవీందర్ రెడ్డి, పూర్ణచందర్ రాజు, యాస ఇంద్రారెడ్డి, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కోరే భిక్షపతి, పంజాల వెంకటేష్ గౌడ్, లాగ్గాని రమేష్ గౌడ్, దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, కొడిమాల యాదగిరి గౌడ్, యాస కవతి ఇంద్రారెడ్డి, కోలా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**గుండాల ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ఎంపీటీసీ పరిధిలో గల గుండాల, పాచిల్ల నూనెగూడెం గ్రామాలలో యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 బైక్‌లతో ర్యాలీ నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఆవుల సాయిప్రసాద్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నపర్తి యాదగిరి, నూనెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెపురం పరశురాములు, పాచిళ్ల గ్రామ శాఖ అధ్యక్షులు అత్తి సత్తయ్య, గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని

**-బీఆర్ఎస్ యువజన నాయకుడు ఏసీల్ గౌడ్**

**భువనగిరి ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి యువత కృషి చేయాలని ఆ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు జడల ఏసీల్ గౌడ్ కోరారు. పార్టీ నియోజకవర్గ స్థాయి యువజన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి బాధ్యతలు స్వీకరించనున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్ముకి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేరని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ప్రజా నాయకుడు శేఖర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని ఏసీల్ గౌడ్ అన్నారు. యువజన నాయకులంతా ఇంటింటికి తిరిగి చేసిన అభివృద్ధిని భవిష్యత్తులో చేయనున్న పార్టీ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించాలని కోరారు. ఈ సమావేశంఓల యూత్ విభాగం నాయకులు మధు పూల ప్రవీణ్ కుమార్, మహేష్, జాగృతి, వినయ్, సురేష్, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి అభివృద్ధి చేస్తాం

## ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం, ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తామని ఆశీర్వదించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఐతపల్లి, నందగిరి, ఏదుమోటలపల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహునిపేట, రాజారాంపల్లి, ఎల్లాపూర్, కీమలాటపల్లి గ్రామాలలో లక్ష్మణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, సర్పంచ్ ఈరెల్లి శంకర్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, చాట్ల భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, మద్దెల సుధీర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, కొండ మధుసూదన్, జీలా రాకేష్ యాదవ్, వద్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, అశోక్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రయ్య, తౌటు గంగాధర్,మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్,

# అభివృద్ధిని చూసి బిఆర్‌ఎస్‌ను గెలిపించండి

పెగడపల్లి - ప్రభాతవార్త :

అభివృద్ధిని చూసి బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్‌ఎస్ నాయకులు పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు శ్రీనివాస్, మాదారాపు కర్ణాకర్ రావు, గంద్ర ప్రవీణ్ రావు, బొమ్మెన స్వామి, ఒరుగల రాజేశం, తడకమట్ల శ్రీనివాస్ రెడ్డి, భోగ లక్ష్మీనారయణ, తోడేటి లోకేష్ యాదవ్, బత్తుల ప్రదీప్, బొమ్మెన సుధాకర్, జమున, పద్మ, గంగవ్వ, తదితరులు ఉన్నారు

# జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటేలో ఎంపిక

ఓదెల, ప్రభాత వార్త:



ఈనెల 29 అక్టోబర్ న ఎన్‌టిపిసి రామగుండంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలలో ఓదెల మండలం కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. విద్యార్థులు ఈ. చందన స్వర్ణ పథకం, ఎల్. శరణ్య వెండి పథకాన్ని సాధించారు. కాగా ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపిక అయ్యారు. పోటీలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ, ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. .

# బాల్య వివాహం, వరకట్న వేధింపులు, విడాకులపై ఫొక్సో కేసు నమోదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బాల్య వివాహం, వరకట్న వేధింపులు, విడాకులపై ఫొక్సో కేసు నమోదు అయ్యింది. పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాధితురాలు పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆమె భర్త అయిన మేక విష్ణు వర్ధన్ తనకు 16 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు ప్రేమించానని మాయ మాటలు చెప్పి తనను నమ్మించి, బలవంతంగా ఇంట్లో నుంచి తీసుకెళ్లి, స్థానిక వెంకటేశ్వర స్వామి గుడిలో తన తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకొని, సంవత్సరం కాపురం తరువాత తనకు ఆడ పిల్ల జన్మించాక పది లక్షల వరకట్నం తేవాలని తనను తీవ్రంగా వేధించి, ఇంటి నుంచి వెళ్లగొట్టాడని, స్థానిక గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడిన వినకపోగా, తన తల్లిదండ్రులపై దాడి చేసి వారు పెట్టిన పెళ్లి సామాగ్రి ఇంటి ముందు పారవేసి నానా బూతులు తిట్టి పది లక్షల వరకట్నం తెస్తేనే తనని భార్యగా అంగీకరిస్తానని అన్నాడని బాధితురాలైన మైనర్ బాలిక ఫిర్యాదు చేసింది. తదుపరి త్వరితగతిన ఎఫ్ఐఆర్ నమోదు, విచారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. మైనర్ బాధితురాలైన పిటిషనర్ తరుపు హైకోర్టు న్యాయవాది, క్రిమినల్ లాయర్ కొప్పుల శ్రావణ్ కుమార్ వాదనలు విన్న న్యాయస్థానం పిటిషనర్‌ను సమర్థిస్తూ త్వరితగతిన ఎఫ్ఐఆర్ నమోదు, విచారణ కోసం పోలీసు శాఖకు మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మేకల విష్ణు వర్ధన్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయవాది, క్రిమినల్ లాయర్ కొప్పుల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మైనర్ బాలికలు, ఆడ పిల్లలు, చిన్న పిల్లలకు సంబంధించిన చట్టాలు, వాటి ద్వారా అమలు కాబడే శిక్షలు చాలా కఠినంగా ఉన్నాయని, ఇటువంటి కేసుల్లో ఫొక్సో చట్టంలో మరణ శిక్ష దాకా అవకాశం ఉందని, అందువల్ల సమాజంలోని చట్టాలని దృష్టిలో ఉంచుకొని, వాటికి అనుగుణంగా మైనర్ బాలికలు, ఆడ పిల్లలు, చిన్న పిల్లల పట్ల ఆచి తూచి వ్యవహరించాలని కోరారు.

# ఖమ్మంపల్లిలో ఆరు గ్యారెంటీలపై ఇంటింటా ప్రచారం

## - శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం నిం హి ంచారు. గ్రామంలోని ప్రజ లకు ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి అర్హులైన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్లశ్రీధర్‌బాబును గతంలో కంటే భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలిపాక శంకర్, నాయకులు అల్లం రాజేశం, వార్డు సభ్యులు జాగరి రాజు, గుడి వెనుక ప్రసాద్, వేల్పుల సదయ్య, కటకం సదయ్య, గోస్కుల రమేష్, అల్లం సాయిరాం, చింతం సమ్మయ్య, పర్శ ఓదెలు తదితరులున్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్‌లో పుల్లెల బాంకెట్ హాల్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి హాజరైయ్యారు.కార్పోరేటర్ సల్ల శారద రవిందర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాన్నున్న అసెంబ్లీ ఎన్నికల్లో రసమయి బాలకిషన్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.అలుగునూర్‌లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి రసమయిని గెలపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జావ శ్రీనివాస్ రెడ్డి,సల్ల మహెందర్ సింగిల్ విండో చైర్మన్,సింగిరెడ్డిస్వామి రెడ్డి,దాసం కమలాకర్,లంక రవి తదితరులు పాల్గోన్నారు. మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య,ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో మన్నెంపల్లిలో ఇంటింటికి కారు గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ప్రచారం న్విహించారు.పర్లపల్లిలో రావ రాజు ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సంక్షములో బీఆర్ఎస్ లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసమయి అన్న గెలుపు కొరకు కృషి చేస్తామని అన్నారు.

# సింఎంపిఎఫ్ కమీషనర్‌తో షెడ్యూల్ సి, విజిలెన్స్‌పై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎంపిఎఫ్ కమీషన్ శ్రీహరి పచౌరీ షెడ్యూల్ సి, విజిలెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి అఫిషియేటింగ్ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి, పర్సనల్, ఫైనాన్స్ అధికారులు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు. సిఎంపిఎఫ్‌లో షెడ్యూల్ సి ప్రకారం ఉద్యోగి రికార్డులలో నామినీ పేరు లేని యెడల సంస్థ ధృవపరిచిన వారికి ఉద్యోగి రావాల్సిన డబ్బులు వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే విజిలెన్స్ అవగామనపై ప్రజా ప్రయోజనాల కొరకు బహిర్గత పరిచే సమాచార, సమాచారం ఇచ్చిన వారి రక్షణ, పిఐడిపిఐ అంటే ఏమిటి, ఎలా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుని గుర్తింపును గోప్యంగా ఉంచడం నిమిత్తం పాటించాల్సిన విధివిధానాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, ఓంకారి బాబు తదితరులున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు బడిన వాహనదారులకు ఐదు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ చంటి శ్రీకాంత్, హర్షన్ సాయి రాంను సోమవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా జడ్జి వారికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారని సిఐ పేర్కొన్నారు.

# జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటేలో ఎంపిక

ఓదెల, ప్రభాత వార్త:



ఈనెల 29 అక్టోబర్ న ఎన్‌టిపిసి రామగుండంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలలో ఓదెల మండలం కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. విద్యార్థులు ఈ. చందన స్వర్ణ పథకం, ఎల్. శరణ్య వెండి పథకాన్ని సాధించారు. కాగా ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపిక అయ్యారు. పోటీలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ, ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను నమ్మితే ఐదేళ్ళు గోసపడతరు

రామగిరి-(ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీని చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు చీదరించుకునే పరిస్థితి వచ్చిందని రామగిరి మండల రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు మ్యాదరవేన కుమార్,టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు శంకరయ్య ఆరోపించారు.సెంటినరీ కాలని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుస్తున్నాడని సర్వేలు చెబుతూ ఉండడంతో,కాంగ్రెస్ నాయకుల మొఖాలు వెలవెల బోతున్నాయన్నారు.ఐదెళ్లకొకసారి ఎన్నికలు రాగానే దుష్ప్రచారం తో చెలరేగిపోతున్నారని,తదనంతరం మోసంచేసే ప్రక్రియను తెరలేపడంలో కాంగ్రెస్ నాయకులు దిట్ట అని,శ్రీధర్‌బాబు పై గంజాయి కేసు నిజమా,కాదా అని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవ శ్రీనివాస్,అల్లం తిరుపతి,గాజుల ప్రసాద్,మండల యూత్ అధ్యక్షులు కొండవేణ సుధాకర్,ఆసం తిరుపతి,శ్రీనివాస్,పెద్ది సమ్మయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేముల వీరేశం

చిట్యాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దూదిమెట్ల రమేష్ కుటుంబాన్ని పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పరామర్శించారు. రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ నాయకులు బట్టు ఐలేష్, ఎండి ఇబ్రహీం,నీలకంఠం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతుకి వేముల నివాళి

చిట్యాల రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మేడి శ్రీనివాస్ తండ్రి మేడి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆగ్రామంలోని మల్లయ్య నివాసానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించిపూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని, కుమారుడు శ్రీనివాస్‌ను ఓదార్చి పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో ఆపార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, మాజీసింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, జంపాల వెంకన్న, బెల్లి సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ టిక్కెట్‌ను బీజేపీకి కేటాయించాలి

కోదాడ రూరల్, ప్రభాతవార్త :



సూర్యాపేట జిల్లా కోదాడ టిక్కెట్‌ను బిజేపీ, జనసేన పొత్తులో బీజేపీకి కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఒర్సు వేలంగి రాజు, రాష్ట్ర నాయకుడు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచనలు కోరారు. సోమవారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ నియజోకవర్గంలో బిజేపీ పార్టీ క్రియాశీలకంగా ఉందని పార్టీకి గత 40 ఏళ్ళుగా కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. గత ఎన్నికలలో కూడా పార్టీ తరుపున అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారన్నారు. గత నాలుగు సంవత్సరాలలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేశారన్నారు. ఈ టిక్కెట్‌ను బిజేపీకి కేటాయిస్తే పార్టీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం పునరాలోచన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజేపీ నాయకులు భద్రంరాజు, కృష్ణప్రసాద్, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతికి చిరుమర్తి ఘన నివాళి

చిట్యాల రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడి శ్రీణివాస్ తండ్రి మేడి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రామంలోని మల్లయ్య నివాసానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని, కుమారుడు శ్రీనివాస్‌ను ఓదార్చి పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మేడి రాజు, నర్రా బిక్షం రెడ్డి, నర్సింహ తదితరులు ఉన్నారు.

## గుడివాడ గ్రామంలో ఎమ్మెల్యే చిరుమర్తి ఎన్నికల ప్రచారం

కేతేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో నకిరేకల్ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ గౌడ్, మండల మరి యు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళణం

కట్టంగూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



కట్టంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు 1980-81వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు - గురువుల ఆత్మీయ సమ్మేళణం ఆదివారం స్థానిక సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. వారు చదువుకున్న రోజులలో 42 సం॥ల క్రితం జరిగిన పాఠశాల విద్యాజీవిత మధుర స్మృతులను జ్ఞాపకాలను వారి గురువులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి దశరథరెడ్డి, ఉపాధ్యాయులు జి.వీరయ్య, ఎం.లక్ష్మారెడ్డి, సత్య నారాయణలను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువలను గౌరవించి సన్మానించడం ఒక్క విద్యావ్యవస్థలోనే సాధ్యమవు తుందని వారి గురువులు అన్నారు. కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు కొన్నె శంకర్ గౌడ్, బెల్లి నర్సింహ్మా, మధుసుధన్ రెడ్డి, శిశుపాల్ రెడ్డి, విజయ్ కుమార్, జి.శ్రీనివాసులు, కె.వెంకటేశం, మారయ్య, అబ్దుల్లా , కె.సంజీవ రెడ్డి, సిహశ్రీచ్ .సంజీవరెడ్డి, జె.యాదగిరి, చంద్రకళ, పూలమ్మ, ప్రసన్న కుమార్, సుదర్శన్, బ్రహ్మాచారి, కె.వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీందర్ గుప్త, భిక్షం రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.




## మృతురాలికి నివాళులు అర్పించిన మనోజ్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని చిన్న నారాయణ పురం గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మా యాదవ్ సతీమణి గుండెపోటుతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ సోమవారం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జిల్లా గ్రందాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌య రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సంతాప సభ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం మొట్టమొదటి ప్రిన్సిపాల్ ప్రొ॥హరిపురం వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా ఈ నెల 28న మృతి చెందగా ఆయన గౌరవార్థం మంగళవారం విశ్వవిద్యాలయ సెమినార్ హాల్‌లో సంస్మరణ సభను నిర్వహించనున్నందున కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొనాలని కామర్స్ మరియు బిజినెస్ డిపార్ట్‌మెంట్ శాఖ ప్రిన్సిపాల్ ప్రొ॥రవి ఒక ప్రకటనలో తెలిపారు. దివంగత వెంకటేశ్వర్లు బిఓఎస్ ఆఫ్ కామర్స్ చైర్‌పర్సన్‌గా, కేరళ సెంట్రల్ యునివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా మరియు ఇండియన్ కామర్స్ అసోసియేషన్ మాజి ప్రెసిడెంట్ మరియు తెలంగాణ కామర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రెసిడెంట్‌గా సేవలందిచినట్లు ఆయన తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మా యాదవ్ సతీమణి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందగా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట, సనుగుల గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.

సాధారణ ఎన్నికల్లో భాగంగా గడప గడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు కూతురు నిహారిక పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం వేములవాడ నియోజక వర్గం ప్రాంత అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు ఎంతో కృషి చేశారని, నిస్వార్థ ప్రజా సేవకుడు, అభివృద్ధికి కృషి చేసే ప్రజా నాయకుడు చల్మెడ లక్ష్మినర్సింహ రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, లింగంపల్లి కరుణాకర్, కమలాకర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇస్మాయిల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ గోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ తదితరులున్నారు.

# నేడు హుజూర్‌నగర్‌కు సిఎం కెసిఆర్ రాక

**సిఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి**
**పటిష్టమైన పోలీస్ బందోబస్తు**
**మధ్యాహ్నం 1 గంటకు సభ**

**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్‌కు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రజా ఆశీర్వాదసభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యమంత్రి పర్యటన కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బహిరంగ సభ విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించి సిఎం సభ కోసం పట్టణంలోని గతంలో సిఎం కెసిఆర్, కెటిఆర్ బహిరంగ సభలు నిర్వహించిన ప్రాంతమైన ఫణిగిరి గట్టు రోడ్‌లో గల ఓపెన్ మైదానప్రాంతంలో సభ ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా సిఎంతోపాటు సభకు వచ్చే ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు కూర్చునేందుకు పెద్ద ఎత్తున 100 మందికి పైగా ఆశీనులయ్యే విధంగా సభా ప్రాంగణంను తీర్చిదిద్దారు. గత రెండు రోజులుగా యుద్ధప్రాతిపదికన ఈ పనులను నిర్వహిస్తున్నారు. బహిరంగ సభకు అవసరమైన కుర్చీలు, సోఫాలు, బారికేడ్లు, విఐపి గ్యాలరీ, ప్రెస్‌గ్యాలరీ, సభకు వచ్చే పార్టీల నాయకులు, ప్రజలు కూర్చునే విధంగా బహిరంగ సభ ప్రాంతాన్ని సిద్ధం చేశారు. హుజూర్‌నగర్‌లో మధ్యాహ్నం 1 గంటలకు నిర్వహించే ఈ సభకు జిల్లా, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రత్యేకమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సిఎం బందోబస్తు కోసం ఒకరోజు ముందుగానే భారీస్థాయిలో పోలీస్, రిజర్వ్ సిబ్బందిని ఏరా ్పటు చేశారు. సిఎం భద్రత కోసం ఒక అదనపు ఎస్పీ, నలుగురు డిఎస్పీలు, 11 మంది సిఐలు, 45మంది ఎస్‌ఐలు, 400 మందికిపైగా పోలీసులను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. హుజూర్‌నగర్ పర్యటనకు వస్తున్న సిఎం కెసిఆర్ హుజూర్‌నగర్‌కు వచ్చి ఎన్నికల హామీలో మానిఫెస్టోతోపాటు నియోజకవర్గానికి వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నారు.





## అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే ..



**చింతలపాలెం అక్టోబర్ 30 ప్రభాతవార్త**

జరగనున్న ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలకేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన 18 ఎస్సీ కాలనీ కుటుంబాలు ఎంపి కెప్టెన్‌తమ్‌కుమార్‌రెడ్డిసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కేవలం తహయాంలో మాత్రమే జరిగిందని రైతులకు లిఫ్టులు, ఇరిగేషన్, రోడ్లు, పేదలకు ఇండ్లు తానే మంజూరు చేశాననిమాట్లాడారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని హుజూర్‌నగర్ నియోజకవర ్గం నుండి ఎమ్మెల్యేగా 50వేల మెజార్టీతో గెలుపొందుతునానని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతపాలకులు దోచుకోవడం, దాచుకోవడమే చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరాలకొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**చింతపల్లి ప్రభాతవార్త:**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 18న హైదరాబాదులో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడం కోసం దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలో నవంబర్ 6న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరయ్యే మాదిగల విశ్వరూప సన్నహక సదస్సును జయప్రదం చేయాలని మండల ఇన్చార్జి సండే యేసు మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో ఎమార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం మండల ఇన్చార్జి సండే ఏసు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఆదపు నాగార్జున, నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి పోతేం సహదేవుడు, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి మారుపాక గోపాల్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సినియర్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణ, విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ ఇన్చార్జి అంకూరి నాగరాజు, చింతపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఊరే భాస్కర్, సిద్దే స్వామి, సందే శ్రీను, పేర్ల కృష్ణయ్య,వింజమూరి అరుణ్ కుమార్,కలకొండ యాదగిరి పాల్గొన్నారు.



# తుంగతుర్తి కాంగ్రెస్‌లో అయోమయం

**నిరాశతో "చెయ్యి"జారుతున్న పార్టీ శ్రేణులు**



**మోత్కూరు, ప్రభాతవార్త :**

తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంత వరకు ఎవరో తెలియకపోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ, నిరాశకు దారితీస్తుంది. గతంలో 2018, 2014 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అభ్యర్థులను 2014 ఎన్నికల్లో రెండు రోజుల ముందు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. దీనితో పార్టీ ప్రచారం చేసుకోలేక తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఇదిలా ఉండగా తుంగతుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.గాధరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం దిశగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వైద్య, ఆరోగ్య,ఆర్థిక శాఖల మంత్రి హరీష్‌రావు తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, మోత్కూరు మున్సిపాలిటీకి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసి కార్యకర్తల్లో, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తుంగతుర్తి నియోజకవర్గంలోనొ తిరుమలగిరిలో అంచనాకు మించిన సమీకరణతో ఉత్సాహంతో ప్రసంగించారు. మూడవ సారి గాధరి కిషోర్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని దళితులందరికి దళితబంధు ఇస్తానని, దశల వారీగా అర్హులైన వారికి గృహలక్ష్మీ, బీసీ బంధు, ఆసరా పెన్షన్ పెంపును పెంచుతానని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి గృహలక్ష్మి, బీసీ బంధు, ఆసరా పెన్షన్‌ల పెంపును పెంచుతాననే హామీ ఇచ్చారు. దీనితో కారు కార్యకర్తల్లో మరింత స్పీడ్ పెరిగింది. గత రెండు సార్లు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాధరి కిషోర్ గెలిచినప్పటికి ఈ సారి భారీ మెజార్టీ దిశగా అడుగులు వేస్తున్నారు. మోత్కూరు మండలం, అడ్డగూడూరు మండలాల్లో భారీ మెజార్టీ కోసం మోత్కూరు మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ నాయకత్వంలో, అడ్డగూడూరు మండలంలో కొమ్మిడి ప్రభాకర్ నాయకత్వంలో తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇతర పార్టీ నుండి వచ్చే వారిని ఆకరిస్తూ ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ కంటే పై చెయ్యి దిశగా అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రకటించకపోవడం ఒక ఎత్తు అయితే ప్రకటించే అభ్యర్థులు కూడా నియోజకవర్గానికి సంబంధం లేకుండా తిరగడం ఒక భాగమని, కార్యకర్తలకు అండగా ఉండకపోవడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరాశలో కార్యకర్తలు ఉన్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అద్దంకి దయాకర్ రెండుసార్లు ఓడిపోయినప్పటికి నియోజకవర్గంలో ఏ ఒక్కరోజు తిరగకపోవడంతో తీవ్ర అసంతృప్తిగా కార్యకర్తలు ఉన్నారు. అదేవిధంగా పిడమర్తి రాణి, నాగరిప్రీతం, మోత్కుపల్లి నరిసింహులు, కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశిస్తున్నప్పటికి కార్యకర్తలతో సంబంధం సంపూర్ణంగా లేకపోవడం నియోజకవర్గంపై పట్టు లేకపోవడం టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి గాధరి కిషోర్‌కుమార్‌కు కలిసి వచ్చే అంశం. ఇప్పటికే మూడు సమావేశాలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించి భారీ జన సమీకరణతో కార్యకర్తలు ఉత్సాహం నింపి ప్రచారంలో గెలుపు బాటలోకి గాధరి కిషోర్‌కుమార్ ముందంజలో ఉన్నారు.

# కుర్మేడు సర్పంచ్‌పై ఆరోపణలు సరి కాదు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**చింతపల్లి ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఓటమిని భరించలేక బిఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబ విషయాల గురించి, అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని చింతపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం కుర్మేడు గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్‌కు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిఆర్ఎస్‌లో పుట్టి పెరిగిన వ్యక్తి నరేంద్ర ప్రసాద్ కాదన్నారు. టిడిపి పార్టీలో కొనసాగుతూ ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిపై పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం గుర్తు చేశారు. బిఆర్ఎస్‌లోకి రాకముందు మీ బతుకుల చిట్టా ప్రజలందరికీ తెలుసన్నారు. 9సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అండదండలతో బ్లాక్ దందాలు చేస్తూ హైదరాబాద్‌లో 3అంతస్తుల మేడలను నిర్మించుకుని,కార్లలలో తీరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థులపై వాక్యాలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లాగులు వేసుకున్నప్పుడు బిఆర్ఎస్ నాయకులు పుట్టారో లేదో కూడా తెలియదన్నారు. ప్రజా స్వామ్య దేశములో ప్రపంచంలో ఎక్కడికైనా, ఏ పార్టీలోకైనా వెళ్లే హక్కు వారికుందన్నారు. ఓటమి భయాన్ని తట్టుకోలేక



బిఆర్ఎస్ నాయకులు ప్రజలు వేరే పార్టీపై మొగ్గు చూపిన, వేరే పార్టీలోకి వెళ్లిన వారి పింఛన్లు, సంక్షేమ పథకాలు రానివ్వకుండా చేస్తామని బెదిరించి ఓట్లు అడుక్కునే దుస్థితి ఈరోజు కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు. పార్టీపై విమర్శలు చేసుకోండి కానీ ఒక మహిళా సర్పంచ్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడంతో వారి కుటుంబ విషయాలపై వ్యాఖ్యలు చేయడం దవుర్భాగ్యమని అన్నారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకుల బ్లాక్ దందాలు ఇక చెల్లవని, మీరు వేసే ప్రతి అడుగులో మీరు చేసే ప్రతి ఇల్లీగల్ పనులను ఎప్పటికప్పుడు ఎదురువెళ్తు, పార్టీ పేరుతో అక్రమంగా సంపాదించినా డబ్బును ప్రజలకు పంచే వరకు ఊరుకునేది లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, మీ ఆటలు ఇక సాగవన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారనీ, ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై వ్యాఖ్యలు చేస్తే మీ నోరు జారి మా కాలి చెప్పు జారుతుందని ఘాటుగా హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ గ్రామ గ్రామాన గడప గడపకు ప్రచారం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే 200ల ఎకరాలకు పైగా ఆస్తులు సంపాదించారన్నారు. ప్రజల సొమ్మును ఏ విధంగా దోచుకుని హైదరాబాద్‌లో భవనాలు కట్టారో ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభుషణం, ఎంపీపీ యాదయ్య గౌడ్, దోంతం సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, ఉప్పు శ్రీశైలం, పురుశోత్తం రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, నల్లవెల్లి సదానందం, సలీం, పొలగొని వినోద్, కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి, నరేంద్ర ప్రసాద్, వార్డు సభ్యులు పెంటమల్ల జంగయ్య, పోలమోని అయోధ్య, కొన్ రెడ్డి రాములు, వెంకటంపేట జంగయ్య, చిక్కండ జంగయ్య, చిలువేరు జంగయ్య, వివిధ గ్రామల సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## పోలింగ్ అధికారులకు డిప్యూటీ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు

**భువనగిరి ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవీఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. పూర్తి భద్రతతో ఈవీఎం యంరతాలు తరలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రకాఉండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని, సి-విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటీ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీఓ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అమరేందర్, నోడల్ అధికారులు నారాయణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.





# ఆరు గ్యారెంటీలలో అధికారం ఖాయం

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నడిగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామాపురం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అందరూ సమన వ్యయంతో పనిచేసి కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ప్రధానిగా రాహుల్‌గాంధీ కావడం ఖాయమన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమీ అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కోదాడలో ఇసుక, మైన్స్, లిక్కర్ మాఫీయా జరుగుతుందన్నారు. మంత్రి కెటిఆర్, కవితలు రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. స్థాయికి మించిన మాటలు మాట్లాడవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోతే ఎంపిపి ఆశాశ్రీకాంత్‌రెడ్డి, నడిగూడెం జడ్పీటిసి బానాల కవితనాగరాజు, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఉదయశ్రీ, ప్రసాద్, రమేష్‌బాబు, రేపూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

## రేపు దేవరకొండలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు 80వేల మంది హాజరు.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ప్రభాతవార్త:**

దేవరకొండ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర నాయక్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు జరిగిన దేవరకొండ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేపు సాయంత్రం 3 గంటలకు దేవరకొండలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు 80 వేల మంది హాజరు కానున్నారు అని ఆయన తెలిపారు. ఇంటికొకరు చొప్పున పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రేపు దేవరకొండ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రజలు అంత బీఆరనశ్రీస్ పార్టీ వెంటనే ఉన్నారని అన్నారు. కొంత మంది వారి స్వార్థం కోసం పార్టీ మారారు అని, వారి వెంట ప్రజలు లేరు అని ఆయన అన్నారు. అబద్ధపు ప్రచారలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రహాత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, విరమోని అంజి గౌడ్, మహమ్మద్ రైస్, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, రాజియా సుల్తానా, ఉప్పల శ్రీనివాస్, చిత్రం ప్రదీప్, తౌఫిక్ ఖాద్రి, ఇలియస్, చెన్నయ్య, పల్లెపు అశోక్, జేసీ బాబా, సత్తార్, ఇలియస్ పటేల్, జయలక్ష్మి, జనీబాబా, చిత్రం ఏసోబు, నల్లగసు సత్యనారాయణ, జింకల లింగయ్య, బాబా, నజీర్, మైబెల్లీ, ఎన్ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయం

## కొండ్రపోలు గ్రామం నుండి..బిఆర్ఎస్‌లో చేరిక

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాభీ కండువాలు వేసి స్వాగతించారు. బిఆర్ఎస్ నాయకులు కొడాలి ప్రభాకర్‌రావు ,పరంగి సురేష్‌ల అధ్వర్యంలో కొండ్రపోలు గ్రామానికి చెందిన పరంగి రాజు, గోపి, మణికుమార్,వేణు,విక్రమ్, సత్యం, వెంకన్న, నగేష్, గౌతమ్, పరంగి వంశీ, గణేష్, సోమేష్, వెంకన్న తదితరులు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా యువత బిఆర్ఎస్‌లో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అకర్షితులవుతున్నారన్నారు. మళ్లి కెసిఅర్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారిలున్నారు.

# బాత్రూంలోనే లచ్చవ్వ నివాసం

## గృహలక్ష్మికి నోచుకోని అభాగ్యురాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన భూపతి లచ్చవ్వ గత 7 సంవత్సరాలకు పైగా బాత్రూంలోనే నివాసం ఉంటుంది. తనకున్న ఇల్లు కూలిపోవడంతో కట్టుకునే స్తోమత లేకపోవడంతో గతంలో ఉపాధి పని పథకం ద్వాఆర నిర్మించిన బాత్రూం తన నివాస గృహంగా మారిపోయింది. అదే బాత్రూంలో వండుకోవడం, అక్కడనే తినడం, పడుకోవడం లచ్చవ్వ కొనసాగిస్తున్నారు. తన కొడుకు, కోడలు బతుకుతెరువు కోసం నిజామాబాద్‌కు వలస వెళ్లగా ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం వల్ల ఇంటి నిర్మాణం జరుగుతుందని ఆశతో లచ్చవ్వ కోడలు పద్మ దరఖాస్తు చేసుకుంది. బూరుగుపల్లి గ్రామంలో 30కి పైగా దరఖాస్తు చేసుకోగా నాలుగు యూనిట్లు మంజూరి అయ్యాయి. మొట్టమొదటి మంజూరి తనకే ఉంటుందని భావించిన లచ్చవ్వ కుటుంబం ఒక్కసారిగా నిర్గంత పోయారు. అనర్హులకు గృహలక్ష్మి పథకం అందజేసి అభాసపాలు చేశారని పలువురు విమర్శిస్తున్నారు. లచ్చవ్వ జీవితం, జీవిస్తున్న పరిస్థితులను చూసిన ప్రతి ఒక్కరు చలించిపోయినప్పటికీ గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులకు మాత్రం కనీస స్పందన కరువైంది. ఇప్పటికైనా లచ్చవ్వ కుటుంబానిన ఆదుకొని ఇంటి నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై నిజాయితీని చాటుకోవాలని యువత హెచ్చరిస్తుంది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అనంతగిరి, ప్రభాతవార్త :**

వసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాకు చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షం ఇటీవల మరణించగా ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేసిన బిక్షం కుమారుడు ప్రకాష్ పదవ తరగతి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, గాదె గోపి, శ్రీహరి, నవీన్, హరీష్, పవన్, జిన్నెర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తా



**త్రిపురారం,30అక్టోబర్,ప్రభావార్త:**

40ఏళ్లలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి జానారెడ్డి చేసింది ఏమి లేదని, రెండున్నర ఏళ్లలో నియోజకవర్గ అభివద్దిలో తన ముద్ర వేసినట్లు నాగార్జునసాగర్ బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పెద్ద దేవులపల్లి బాబుసాయిపేట, కంపసాగర్, దుగ్గేపల్లి, కొణతాలపల్లి , కామారెడ్డిగూడెం, కంపాలపల్లి, తదితర గ్రామాలలో నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ్‌లు ఎంసి కోటిరెడ్డి, ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మళ్లి గెలుస్తానని, తన తండ్రి దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య చూపిన దారిలో నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తనను ఆశీర్వదించాలని అన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలతో వచ్చేవారిని నమ్మవద్దన్నారు. స్థానికంగా ప్రజల మద్య ఉండే నాకు ప్రజలంటే తెలియని ప్రత్యర్థి జయవీర్‌రెడ్డి నాకు పోటీనే కాదని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి , సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని అన్నారు. మరో ఇంచార్జ్ , ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి: జిల్లా సాధన సమితి




**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో వివక్షకు గురైన మిర్యాలగూడను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఎన్నికల ప్రచారంలో మిర్యాలగూడను జిల్లాగా ప్రకటన చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధనసమితి స్టీరింగ్ కమిటి సభ్యులు, డాక్టర్ జాడి రాజు, మాడ్గుల శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్‌షరీప్,జ్వాల వెంకటేశ్వర్లులు డిమాండ్‌చేశారు. జిల్లా సాధన సమితి అధ్వర్యంలో సోమవారం చేపట్టిన ర్యాలీలో వారు పాల్గొని ప్రసంగించారు. అన్ని అర్హతలు, వనరులు, భౌగోళిక స్వరూపం, జాతీయ రహదారులు, రైల్వే, రైస్‌మిల్లులు, సిమెంట్ ఫ్యాక్టరీలు, అర్థిక వనరులు మిర్యాలగూడలో ఉన్నాయని చెప్పారు. కనీసం అర్హతలేని ఒకే నియోజకవర్గం ఉన్న సిరిసిల్ల, జనగాం, నారాయణపేట, గద్వాల జిల్లా చేసి మూడు నియోజకవర్గాలైన మిర్యాలగూడ, నాగార్జున్‌సాగర్,హుజూర్‌నగర్, ప్రజలు కోరుకునే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారో మిర్యాలగూడ ప్రజలకు చెప్పాలని డిమాండ్‌చేశారు. ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు వజ్జగిరి అంజయ్య, తాళ్లపల్లి రవి, జయరాజు, అకుల పరమేశ్వరి, జోసెఫ్, దశరథ, కోల సైదులుముదిరాజ్, సత్యనారాయణ, రంగారావు, కాశయ్య, మచ్చ సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంకు మిర్యాలగూడ, వైరా స్థానాలు కేటాయించాలి



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 30 ప్రభాతవార్త**

దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం పార్టీలు రాజకీయ అవగాహన కుదుర్చుకున్నాయని, అందులో భాగంగా ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే సీట్లు సర్దుబాటు చేసుకోవాలన్నారు. 119 స్థానాల్లో ఇరు వామపక్షాలు పది స్థానాలను కోరగా అందులో నాలుగు స్థానాలను కేటాయిస్తామని ఒప్పందం కుదిరిందని తెలిపారు. మిగిలిన 115 స్థానాలు వామపక్షాలు సంపూర్ణంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో సిపిఎంకు మిర్యాలగూడ, వైరా స్థానాలను తప్పని సరిగా కేటాయించాలని సూచించారు. వామపక్షాలకు కేటాయించిన సీట్లలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూర్తిగా మద్దతు తెలపాలన్నారు. రాజకీయంగా బిఅర్ఎస్‌ను గద్దెదించేందుకు కాంగ్రెస్ నాయకులు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంమూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, వినోద్, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రు, దేశిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఅర్ పాలనలో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 30 ప్రభాతవార్త**

సిఎం కెసిఅర్ పాలనలో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి చెంది దేశానికే రోల్‌మోడల్‌గా మారిందని, సెక్యులర్ పాలన కోసం కెసిఅర్‌ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వైదేహిటౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కులమత బేదాలు లేకుండా అన్ని వర్గాలకు సుపరిపాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. 24గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చి మద్దతు ధర కల్పించిన విషయం రైతులు గుర్తించాలన్నారు. నల్లగొండ జిల్లాని సస్యశ్యామలం చేసేందుకు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులిచ్చి గోదావరి జలాలను పెద్దదేవులపల్లికి అనుసంధానం చేయాలనే విజన్ ఉన్న



కెసిఅర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. మిర్యాలగూడ అభివృద్ధికి 3వేల కొట్లిచ్చిన కెసిఅర్ హయాంలో ప్రవేశపెట్టిన విస్తృత సంక్షేమ పథకాలతో దేశానికి అదర్శంగా నిలుస్తుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**నిడమనూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**

మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ముకుందాపురం ఫంక్షన్‌హాల్‌లో జయవీర్‌రెడ్డి పార్టీ కండువలు కప్పి సాదరంగా అహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముకుందాపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు ఎస్‌కె. ఇబ్రహీం, ఎస్‌కె. ఉస్మాన్, మాజీ సర్పంచ్ బండ్ల కోటయ్య, నాగేశ్వరరావు, సోమిరెడ్డి, కత్తి మల్లారెడ్డి, అర్వెనబోయిన వెంకటేశం, సయ్యద్, అలీ, లాల్, మహ్మద్ రంజాన్, సయ్యద్, చిట్టిమల్ల సైదయ్య, దేశబోయిన వెంకన్న, అవుల వెంకన్న, హరిత, చంద్రకళ, రత్నమ్మ, కుసుమ, అవుల నాగరాజు, బొడ్డు లింగయ్య, ఎస్‌కె. ఉషమ్మ, పాతిమా, లతీఫ్‌బి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్సింగ్ విజయకుమార్, వూర రవి, ఎంపీటీసీ మంజుల, శ్రీనివాస్, యడవెల్లి వల్లభరెడ్డి, అంకతి వెంకటరమణ, అంకతి సత్యం, నందికొండమట్టారెడ్డి, ముంగి శివమారయ్య, ఉన్నం చిన్న వీరయ్య, బొల్లం శ్రీనివాస్‌యాదవ్, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సలికంటి సత్యం, శివరామకృష్ణ, వంగాల వేణు, విశ్వనాధుల రమేష్ తదితరులు ఉన్నారు.






# ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేములపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని జిల్లా ప్రాజెక్టు ఐకెపి మేనేజర్ రామలింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించే సమయంలో 17శాతం కంటే తేమశాతం తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చే సమయంలో రైతులు తమ ఆధార్‌కార్డు జీరాక్స్, బ్యాంక్ పాసు పుస్తకం జీరాక్స్, పట్టేదార్ పాస్ పుస్తకం జీరాక్స్ కాఫీలను తీసుకవచ్చి కొనుగోలు కేం ద్ర నిర్వాహకులకు అందించాలన్నారు. నాణ్యమైన వరిధాన్యం ఏ గ్రేడ్ రూ.2203, సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అనూక్, సిసి రమణయ్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, బుక్ కీపర్ దివ్య, సభ్యులు లూర్ధమ్మ, సైదమ్మ, జానమ్మ, శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్ సభకు 7వేల మంది తరలింపు

**వేములపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ఎమ్మెల్యే నాయకత్వంలో నేడు పట్టణంలోని రాజీవ్‌గాంధీ స్టేడియంలో జరగబోవు ప్రజా ఆశీర్వాద సభకు వేములపల్లి మండలం నుంచి ఏడు వేల మందితో జనసమీకరణ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశ్వీరాద సభకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ సభను విజయవంతం చేయుటకు వేములపల్లి మండలం నుండి 7వేల మందిని ట్రాక్టర్లు, బైకులు, డిసిఎంలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ సభకు తరలించడం జరగుతుందని నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# విజ్ఞాన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**




యాదగిరిగుట్ట పట్టణంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ ఐ.రామ్ రెడ్డి, డైరెక్టర్ ఐ.ర మాదేవి మాట్లాడుతూ.. సైన్స్ యొక్క విశేషతను, ప్రతి విద్యార్థి ప్రతి విషయంలో పరిశోధన ప రంగా నేర్చుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, స్థానిక పాఠశాలల విద్యార్థులు పాల్గొని సైన్స్ ప్రయోగాలను సందర్శించారు. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# స్టేట్ లెవల్ అచీవ్మెంట్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి




పెన్‌పహాడ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
పెన్‌పహాడ్ ఎంఆర్సిలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాదికారి హాజరై నవంబర్ మూడో తారీఖు నాడు 28 పాఠశాలల్లో నిర్వహించే స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పకడ్బందీగా నిర్వహించి జాగ్రత్తగా సీలు వేసి మండల కేంద్రానికి చేర్చే విధంగా ప్రధానోపాధ్యాయులు జాగ్రత్త వహించాలని అలాగే పీల్ట్ అన్వెస్టిగేటర్ల సహకారం తీసుకొని ఈ పరీక్షను మూడో తరగతి ఆరో తరగతి, 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించాలని తెలియజేశారు. అలాగే రాబోయే జనరల్ ఎలక్షన్స్‌కు సంబంధించి నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికలకు అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు సరిగా ఉండే విధంగా చూడాలని ఏవైనా వసతులు లోపించినట్లయితే, అనగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు, కరెంట్, ర్యాంపు, మొదలగు సౌకర్యాలు అన్ని ఉండే విధంగా అలాగే పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. అలాగే యుడైస్ ప్లస్‌లో ఏ విద్యార్థి అయితే ఇప్పటివరకు నమోదు కాలేదో, ఆ విద్యార్థులను వెంటనే నమోదు చేసి ఎఫ్ఆర్ యాప్‌లో విద్యార్తులను రిజిస్టర్ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి నకరికంటి రవి, నోడల్ అధికారి వస్త్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, శ్రీనివాస్, సీఆర్‌పీలు సైదయ్య, వహీద్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



పెన్‌పహాడ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
బిజీపీ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ ప్రచార యాత్ర సోమవారం మండల పరిధిలోని జానరెడ్డి నగర్‌లో ప్రారంభమై మహమ్మాదాపురం, మేఘ్యు తండా, లాల్‌సింగ్ తండా, బాగ్య తండా, మూన్య తండా, కేవల తండా, దర్మపురం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలతో మమేకమై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే మహమ్మదాపురం నుండి అనంతరం క్రాస్ రోడు వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తానని స్వాతంత్ర వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వాలను రాష్ట్ర ప్రజలు చూశారని మాట ఇచ్చి తప్పిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అద్యక్షులు పోకల రాములు, ప్రదాన కార్యదర్శి తాల్లపల్లి మదు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య, నాయకులు చెన్ను రమణారెడ్డి, తుంకోజ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే ప్రజా సంక్షేమ పథకాలు



ఆలేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
కాంగ్రెస్ హయంలోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశామని, విద్యా, వైద్యం ఉపాది కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం రోజున ఆలేరు మండల కేంద్రం కందిగడ్డ తండా, గుండ్ల గూడెం, శివలాల్ తండా, పటేల్ గూడెం, శనివాసపుంర, రఘవపురం, రాజానగరం, బైరాం నగర్, కొలనుపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ తుతు మంత్రంగా నిర్వహించారని, మరొకసారి ఆలేరు ప్రజలను మోసం చేయడానికి వచ్చారని, రెండుసార్లు ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే చేస్తే ఆ ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంను దత్తత తీసుకొని ఎలాంటి అభివృద్ధి చేయలేదని, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గతంలో సభ పెట్టినప్పుడు కేసీఆర్ ఆలేరు ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు సునీత నా బిడ్డ మీరు ఆశీర్వదిస్తే పెద్ద పదవి ఇస్తానని చెప్పారని, అది నమ్మిన ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేలను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. కోదాడ సభలో సీఎం కేసీఆర్ బీసీలను గెలిపించాలని, అన్నారని గతంలో రెండుసార్లు పోటీ చేసే ఓటమి పాలు చేశారని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తుందని, తెలంగాణ లో ముదిరాజ్ సోదరులు 50 లక్షల ఓట్లు ఉంటే ఒక్క సీటు కూడా ఇవ్వలేని మీరు, బీసీల గొల్ల కురుమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో ప్రజలు బీఆర్ఎస్‌కు విఆర్ఎస్ ఇస్తారని, ఆలేరు కాంగ్రెస్ పార్టీ బారీ మెజారిటీతో గెలువబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ గందమల్ల అశోక్, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, సింగల్ డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, శ్రీకాంత్, సంతోష్, రమేస్, సంపత్, ఆంజనేయులు, రమేస్, ఉదయ్, అజయ్, జహంగీర్, సురేష్, మురలి, ఉప్పలయ్య, బాస్కర్, సిద్దులు, రాములు,

# స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మంచి పాలన అందించాలని, అలాగే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని, అలాగే అన్ని వర్గాల ప్రజలు సుఖంగా సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. భువనగిరి నియోజకవర్గం నుంచి నన్ను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, భువనగిరి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని భువనగిరి నియోజకవర్గ ప్రజలకి ఎమ్మెల్యేగా నేను సేవలందించాలని యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని కోరుకున్నాను అని అన్నారు.



# సూర్యాపేట వార్త

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



సూర్యాపేటక్రైం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని 7 స్టార్ హోటల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుచుండగా ఆర్టీసీ బస్సు టక్కరి ఇవ్వగా తలకు, కాళ్లకు, చేతులకు, కడుపులో బలమైన దెబ్బలు తగిలి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గుర్తు తెలియని మగ మనిషి, వయస్సు 26 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఎత్తు 5 అడుగుల మూడు ఇంచులు, ఎరుపు రంగులో ఉంటాడు, మృతుడు మెరున్ రంగు ఫుల్ టీషర్ట్, బ్లాక్ పాయింట్ ధరించి ఉన్నాడు. ఆదివారం రోజు రాత్రి సమయంలో 7 స్టార్ హోటల్ వద్ద రోడ్డు దాచుటుండగా బస్సు తగిలి బలమైన గాయాలు కాగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునిని గుర్తుపట్టిన వారు సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఆర్ సాయిరాం నెంబర్ 8712686030, సిఐ సూర్యాపేట రూరల్ సర్కిల్ వై. అశోక్‌రెడ్డి సెల్ నెంబర్ 8712686006లకు సమాచారం తెలపగలరు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు



నూతనకల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని పిలలమర్రిలో ఉన్న పురాతన శివాలయంలో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి అశోక్ ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తిలో రౌడీల దొంగల రాజ్యం నడుస్తుందని, ఈ అరాచక పాలనపోయి ప్రజల ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని వారు అన్నారు.

## గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో: గుంటకండ్ల సునీతా జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి, మహిళా ప్రజా ప్రతినిధులతో కలిసి గడగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని సునీతా జగదీష్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాలని, మీ ఓటు హక్కును ఆలోచించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డొంకిన రాజు బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలానికి చెందిన బీజేపీ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ నాయక్, ఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ఇంటింకి తిరిగి తుర్కపల్లి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పార్వతీ బిక్షపతి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మన్నే మహేష్, మండల ఓబీసీ సెల్ కార్యదర్శి యాసబోయిన క్రాంతి కుమార్, ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొనికల బాబు యాదవ్, యూత్ ప్రెసిడెంట్ ప్రణయ్ రాజ్, రామగొని మహేష్



కుమార్ గౌడ్, బేతాళ సాయి, బేతాళ భాను, తాడికొండ ప్రవీణ్, అరవింద తదితరులు పాల్గొన్నారు.

## విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన ఏవో సుజాత

మోటకొండూర్, ప్రభాతవార్త :



మోటకొండూర్ విత్తనాల విక్రయ దుకాణాలలో మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాత సోమవారం మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. 2023-24 సంవత్సరముకు గాను ఇప్పటివరకు వచ్చిన విత్తన స్టాక్‌ను పరిశీలించి అలాగే దుకాణాల అనుమతి పత్రాలను, బిల్లు బుక్కులను, స్టాక్ రిజిస్టర్ బుక్కులను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విత్తనాలను విత్తన తయారీ సంస్థలు నిర్ణయించిన ధరకే యంఆర్‌పి విక్రయించాలని, రైతులు విత్తనాలు కొనుగోలుకు వచ్చినప్పుడు ఒక రకం విత్తనంకి ఇంకొక్క రకం విత్తనం లింక్‌గా ఇవ్వరాదని, విత్తనాలు కొనుగోలు చేసి ప్రతి రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని, రైతులకు వారి వారి పొలం బట్టి విత్తనాలను ఇవ్వాలని విత్తన విక్రయ దారులకు సూచిస్తూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మనగ్రోమోర్ సెంటర్ ఇంచార్జి మధు, ప్రశాంత్, సుగుణ సీడ్స్ గోరంట గోపి కృష్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో సోమవారం ఆలేరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామం నుండి 50 మంది, గుండాల మండలం మర్రిపడిగా గ్రామం నుండి 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామం నుండి పార్టీలో చేరిన వారు నీల మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్, యోమ పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తూట్కూరి సత్తిరెడ్డి ఎర్రోళ్ల రాజు, దుగ్గల కృష్ణయ్య, గుండాల మండలం మర్రి పడిగా గ్రామం నుండి పార్టీలో చేరిన వారు తాటి వెంకన్న, బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గూడపు యాకన్న, బీజేపీ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంద్రాల శీను, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులతోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో చామకూర గోపాల్ జడ్పీటిసి రాజాపేట, వస్పరి విష్ణు సర్పంచ్ దూది వెంకటాపురం, నకిర్త కనకరాజు యువజన నాయకులు, వస్పరి రవి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, దుంపల శ్రీనివాస్ మరిపడిగా సర్పంచ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యక్తి మృతి చెందిన ఘటనపై విచారణ నిర్వహించాలి

వలిగొండ ప్రభాతవార్త:



వ్యక్తి మృతి చెందిన ఘటనపై విచారణ నిర్వహించాలని పోలీసులకు మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సుంకిశాలకు చెందిన గాడిపల్లి రమేష్(47) గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మండల కేంద్రంలోని ప్రైవేటు దవఖానలోని వైద్యుల వద్ద చికిత్స తీసుకుంటున్న అతనికి సోమవారం ఉదయం 4:50 నిమిషముల సమయంలో చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపిన వెంటనే చికిత్స పొందుతున్న దవఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడని, అకస్మాత్తుగా మృతి చెందిన తండ్రి మరణంలో వైద్యులు అందిస్తున్న చికిత్స లోపం ఏమైన ఉందా అనే కోణంలో విచారణ చేయాలని ఫిర్యాదు చేశారని, మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

## ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నేటి నుండి శిక్షణ తరగతులు

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లాలో మంగళవారం నుండి రెండు రోజుల పాటు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె జెండగే సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మంగళవారం 31వే తేదీన, నవంబర్ 1వ తేదీన రెండు రోజులపాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9.00 నుండి 1.30 వరకు, మధ్యాహ్నం 1.30 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి 1005 ప్రిసైడింగ్ అధికారులకు, 1005 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో తగినంత సిబ్బంది లేనందున విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ అందుబాటులో వుండి ఎన్నికల విధులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని, ఎవరైనా విధులకు గైరు హాజరు అయితే రిప్రజేంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

యాదాద్రి భువనగిరి వార్త

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకుల శ్యాంసుందర్ డిఆర్‌డిఓ నాగిరెడ్డిలు కోరారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎఫ్ ఏ క్యూ నామ్స్ ప్రకారం వడ్లను తూకం వేసి వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దుర్గేశ్వరి, ఏఈఓ ఉమారాణి, ఏటిఎం యాదగిరి, పంచాయితీ కార్యదర్శి, సెంటర్ ఇన్జార్జ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి వెంకటాపూర్ గ్రామానికి చెందిన చేవూరి వెంకటాచారి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి తోటి స్నేహితులు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్మార్థులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మాద మల్లేష్, గుజ్జ లక్ష్మణ్, ఆలేటి ఇస్తారి, జనార్ధన్, గుజ్జ కృష్ణ, యండి ఖయ్యూం, కల్లూరి నర్సింహారెడ్డిచ నాగారం రామదాసు, రాపోలు మాధవరెడ్డి, సునీత, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత ప్రదేశాలపై అవగాహన సదుస్సు

మోటకొండూరు ప్రభాతవార్త:

పాఠశాలలో వాటి పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల రహిత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ విజయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొగాకు రహిత ప్రదేశాలపై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ విజయ్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలు, వాటి పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల రహిత వాతావరణం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనిలో భాగంగా ఇప్పటికే విద్యా సంస్థల ప్రహరీల నిర్మాణంతో పాటు, పాఠశాలకు వంద గజాల్లోపు ప్రాంతంలో సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిషేధం విధించారని, అదేవిధంగా విద్యాసంస్థలు, వాటి పరిసరాలు పొగాకు రహిత ప్రాంతాలుగా ఉండేలా ఇతర కార్యక్రమాలు చేపడుతోందని, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో కార్యక్రమలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం రెడ్డి, వినోద్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ప్రవీణ్, నరసయ్య, కృష్ణారెడ్డి, సునంద, వాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్‌తో.ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, రైతులు

## ఒక సెంటర్‌లో ఆధార్ పరిమితి రోజుకు 30నుంచి 100కు పెంచాలని డిమాండ్

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులకై వృద్ధులు, వికలాంగులు, రైతులు, నిరుపేదలు అనేకఅవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఉన్న ఆధార్ కేంద్రాల వద్ద నిత ్యం వందలాది మంది క్యూలైన్‌లో దర్శనమిస్తున్న పరిస్తితి ఇక్కడ కపడుతుంది. హుజూర్‌నగర్ పట్టణంలో ఆధార్ అప్‌డేట్ కోసం మూడు కేంద్రాలను ఏరా ్పటు చేశారు. ఈ ఆధార్ కేంద్రాల్లో ఒకటి స్థానిక పోస్టాఫీస్‌కాగా, రెండవది నాగార్జు న గ్రామీణ వికాస్ బ్యాంక్, మరొకటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఏర్పాటు చేశారు. అయితే ఈ ఆధార్ సెంటర్‌లో మార్పులు, చేర్పులకై, అలాగే కొత్త ఆధార్ కార్డులు పొం దడానికి ప్రతిరోజు 30 మందికి మాత్రమే అవకాశం ఇస్తునా ్నరు. దీంతో అందరికీ సేవలు పొందే అవకాశం లభించని పరిస్థితి నెలకొంది. హుజూర్‌నగర్‌లోని ఈ ఆధార్ కేంద్రాల్లో 30 మందికి అవకాశం ఉండటంతో ఉదయం 7 గంటలకే భారీస్థాయిలో ప్రజలతో క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి అంటే ఇక్కడ వినియోగదారులు, బాధితులు పడుతున్న ఇబ్బందులు మనం అర్థం చేసుకోవచ్చు. రేషన్ షాప్‌లో సరుకుల కొరకు వేలిము ద్రలు పడకపోవడం, ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్‌ను జతచేయడం, తప్పులను సరిచేయడం, అడ్రస్‌ల మార్పు వంటి సేవల కోసం నిత్యం వందలాది మంది ఇక్కడి ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇందుకోసం ఉదయం నుంచే పెద్ద ఎత్తున క్యూలైన్‌లో వృద్ధులు, వికలాంగులు, రైతులు, విద్యార్థులు వచ్చి ఆధార్ సేవలు పొందడానికి వేచి




చూస్తున్న పరిస్థితులు మనకు దర్శనం ఇస్తున్నాయి. గంటల కొద్దీ నిలబడిన తర్వాత రోజు వారి 30 మంది పూర్తయితే తిరిగి మరుసటి రోజుకు మిగిలిన వారిని రమ్మని చెప్పటం, రెండవరోజు కూడా అదే పరిస్థితి ఏర్పడితే ఎలా అని ఆందోళన చెందుతూ బాధితులు ఉదయం రెండు గంటల ముందే క్యూలైన్ వద్ద నిలబడే పరిస్థితి ఎదురవుతుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ ఇబ ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు. అలాగే ప్రతిరోజు ఆధార్ సేవలను పొందేవారు 30 మందికి బదులుగా 100 వరకు పొందేలా పెంచితే ఇబ్బందులు తొలుగుతాయని వారంటునా ్నరు. ఈ ఆధార్ కేంద్రాల వద్ద తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని విపరీతమైన ఎండల వలన చాలా ఇబ ్బందులు పడుతున్నామని ఆధార్ కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం కలి ్పంచాలని పలువురు వృద్ధులు, వికలాంగులు, మహిళలు కోరుతున్నారు.

---

# 31న జరిగే సిఎం కెసిఆర్ సభను జయప్రదం చేయండి

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త*

నవంబర్ 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు రోడ్డులో ఈనెల 31న మంగళవారం జరగబోయే సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం సిఎం సభాస్థలి, హెలికాప్టర్ దిగే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం ప్రజా ఆశీర్వాద సభకు గులాబిదళం కార్యకర్తలు, నాయకులు లక్షకుపైగా హాజరవుతున్నారన్నారు. అందులో భాగంగా సభకు వచ్చే ప్రజలకు, మహిళలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, విలేకరులకు, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిఎం సభకోసం అన్ని ఏర్పాట్లు దగ్గరుండి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో సిఎం కెసిఆర్ బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులు, హుజూర్‌నగర్‌లోఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియో జకవర్గంలో జరిగిన అభివృద్ధిని గురించి వివరిస్తానన్నారు. అలాగే బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలో, గెలిపించాలో, మోసపూరితకాం గ్రెస్‌కు ఎందుకు ఓటు వేయకూడదో చెప్పాలన్నారు. 2019వ సంవత్స రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గానికి ఇచ్చిన అన్నిహామీలను అమలు చేశామని, ముఖ్యంగా రూ.400 కోట్ల నిధులతో నియోజకవర్గంలోని



ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బిటి రోడ్లు నిర్మించానన్నారు. అభి వృద్ధికి కృషి చేశానన్నారు. ఇచ్చిన ప్రతి హామీని 100కు 90శాతం అమలు చేసిన ఎమె ్మల్యేగా ప్రజల ముందు మరోసారి ఓటు కోసం నిలుచున్నానని తెలిపారు. ఎన్నికల కోసం ఓట్ల రాజకీయం చేయడం, నాయకులనుఆయనకే చెల్లిందన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు నమ్మరని తననే గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా పుట్టిన పార్టీ బిఆర్‌ఎస్ అన్నారు. సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, దొడ్డా నర్సి ంహారావు, నర్సి ంగ్ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అమర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌లో ఈనెల 31న నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను జయ ప్రదం చేయాలని మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు అరబండి సురేష్‌బాబు కోరారు. సోమవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ సన్నాహక సమావేశంలో ఆయన మా ట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సభకు అధిక సంఖ్యలో తరలించాలని కోరారు. ఈ సమావేశంలోజడ్‌పిటిసి రాపోలు నర్స య్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తూళ్లూరు లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, సర్పంచ్ మాగంటి మాధవి సైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, చెరువు సంఘం చైర్మన్ పంగ నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు కొ్రపిడత సైదులు, ప్రధాన కార్యదర్శి మిడతపల్లి



శ్రీను, వార్డు మెంబర్లు వినోద్‌కుమార్, అంజమ్మ, మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నన ్నపంగ సైదులు, బిఆర్‌ఎస్‌కెవి మండల అధ్యక్షులు కనకరాజుల రాంబాబు, యూత్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్, నాయకులు వసంతరెడ్డి, వి.నర్స య్య, కోటిరెడ్డి, రమేష్, కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి

*పెద్దవూర, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, పర్వేదుల గ్రామానికి చెందిన దుబ్బ ఇద్దయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్,



బుసిరెడ్డి నరసింహారెడ్డి, ఎస్‌సి కాలనీయూత్, పెద్దలు పాల్గొన్నారు.

---




# శ్రీస్వయంభు శివలింగం సన్నిధిన ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్ళచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, శివసహస్రనామ స్తోత్రపారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు అత్యంతజరిగాయి. ఈ కార్యక్రమాల్లో వర్రా వెంకటరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి నర్సి ంహారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు రాజీనామా, కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో క్గాగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంతకాలంగా బిఆర్‌ఎస్ పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉన్న ఎంపిపి శ్రీనివాస్ ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపిటిసిగా కాంగ్రెస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపిపిగా నియమించబడ్డారు. అయితే ఆయన వాసస్థలం విషయంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపాల్టీ అధికారుల, పాలకవర్గం వైఖరిని ఆయన తప్పుపట్టారు. తనకు అన్ని రకాల అనుమతులు ఉన్నా నిర్మాణంలో ఉన్న తనఇంటిని అకారణంగా కూల్చివేశారని ఆయన ఆందోళన చేసిన సంఘటనలు కూడా ఉనా ్నయి. ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌కు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సహాయ సహకారాలు ఉంటాయని, బిసి ఎంపిపిని అవమానించిన ఎమ్మెల్యే, అధికారుల వైఖరిని ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తప్పుపట్టారు. కాంగ్రెస్‌లో చేరిన మేళ్లచెరువు వాసులు..హుజూర్‌నగర్‌లోని ఎంపి నలమాద ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో సోమవారం మేళ్ళచెరువు గ్రామానికి చెందిన మేళ్ళచెరువు శివాలయం మాజీ చైర్మన్ బోగాల కొండారెడ్డి, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ నర్సి ంహారెడ్డి, ప్రింట్ మీడియా రిపోర్టర్ కందుల సురేష్‌లు పార్టీలో చేరగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# భరతనాట్యంలో వరల్డ్ రికార్డు నెలకొల్పిన గ్రీన్‌ఉడ్ స్కూల్ విద్యార్థిని

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్‌ఉడ్ పాఠశాలకు చెందిన 7వ తరగతికి చెందిన తాటి మనోజ్ఞ ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజిక్ అండ్ డ్యాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ మరియు కనకదుర్గమ్మ దేవాలయ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన భరత నాట్యం లైవ్ కాంటెస ్ట పోటీల్లో పాల్గొని తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో 10 ప్రపంచ రికార్డులను నమోదు చేయడం జరిగింది. అవార్డు పొం దిన మనోజ్ఞను ప్రిన్సిపాల్ తుమ్మ మర్రెడ్డి జ్ఞాపికను బహుకరించి ఈ సందర్భంగా పాఠశాలలో సన్మానించారు. విద్యార్థులు మనోజ్ఞను ఆదర్శంగా తీసు కొని అన్ని రంగాల్లో రాణించడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలకు గుర్తింపు తెచ్చిన మనోజ్ఞ ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశావైస్ ప్రిన్సిపాల్ కామినేని మారయ ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం

తుంగతుర్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



తుంగతుర్తి స్థానిక ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ నందు తుంగతుర్తి ఎన్నికల అధికారి, సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారిల సమక్షంలో ఆరు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులపైన సమీక్షా సమావేశం నిర్వహించారు. 24 గంటల్లోగా పోలింగ్ కేంద్రాలలో మరుగుదొడ్లు, మంచినీరు, కరెంట్ సదుపాయాలతో పాటు వీల్‌చైర్లు, తదితర సదుపాయాలను వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. సూర్యాపేట జిల్లాకు 780 వీల్‌చైర్లు వచ్చాయన్నారు. వీటిని వివిధ పోలింగ్ కేంద్రాలకు అతి త్వరలోనే పంపుతామని అన్నారు. వీటి పూర్తి బాధ్యత ఎంపిడిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులది అని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి శూన్యం

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండ్ మండలం ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనలు లేకపోవడం, అదేవిధంగా గ్రామాలకు లింకు రోడ్లను అభివృద్ధి చేయకపోవడం, సరైన బస్సుల సౌకర్యం కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని, మండల అభివృద్ధి శూన్యమని సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. మండల కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోటకొండూర్ మండల ప్రజలు రానున్న ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి బొలగానీ జయరాములు, కొల్లూరి ఆంజనేయులు, సభ్యులు భోగా రమేష్, చిన్న బత్తిని రోమన్, బైరపాక సర్వయ్యా, తుమ్మల మల్లేశం, బందెల పోశయ్య, దూడల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి శూన్యం

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండ్ మండలం ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనలు లేకపోవడం, అదేవిధంగా గ్రామాలకు లింకు రోడ్లను అభివృద్ధి చేయకపోవడం, సరైన బస్సుల సౌకర్యం కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని, మండల అభివృద్ధి శూన్యమని సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. మండల కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోటకొండూర్ మండల ప్రజలు రానున్న ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి బొలగానీ జయరాములు, కొల్లూరి ఆంజనేయులు, సభ్యులు భోగా రమేష్, చిన్న బత్తిని రోమన్, బైరపాక సర్వయ్యా, తుమ్మల మల్లేశం, బందెల పోశయ్య, దూడల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం రాక

తిరుమలగిరి 30 ప్రభాతవార్త



తిరుమలగిరి మార్కెట్ యార్డుకు సోమవారం అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది. ఆదివారం మార్కెట్ బంద్ ఉన్నందున రైతులు తీసుకొచ్చిన ధాన్యం 36,993 వచ్చింది. ఆర్ఎన్ఆర్ క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.2289, కనిష్ట ధర రూ.2139, ఐఆర్-64 గరిష్ట ధర రూ.1943, కనిష్ట ధర రూ.1819 పలికింది. 31న మార్కెట్ యార్డుకు సెలవు : మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం వచ్చినందున ఎగుమతుల దృష్ట్యా, వాతావరణం భారీ తుఫాను హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు 31న మంగళవారం నాడు మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. రైతులు సెలవు రోజున మార్కెట్‌కు ఏలాంటి ధాన్యం తీసుకరావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ఒకవేళ రైతులు ధాన్యాన్ని తీసుకవచ్చినట్లయితే కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. తిరిగి మార్కెట్‌లో 1న బుధవారం నాడు ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే ధాన్యాన్ని మార్కెట్‌కు అనుమతించి క్రయ విక్రయాలు జరుగుతామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

కొండమల్లేపల్లి 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని రమునిగుండ్ల తండాలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంలను తెలియపరుస్తూ ఇంటింటి ప్రచారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైస్ ఎంపిపి కసార్ల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపిటిసి రమావత్ రాణి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలే వారిని ఓడిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగత, జెంలా, భాస్కర్, చిన్న, సేవనాయక్, ఖదీర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నాగారం 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలమకంటి సోమన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగు తు ందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.వలీ, జక్కిలి నరేష్, హుస్సేన్, అక్బర్‌పాష, నరేష్, మధు, సంపత్, మహంకాళి, సాయికుమార్ తదితరులు ఉన్నారు.




## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం

తుంగతుర్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



తుంగతుర్తి స్థానిక ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ నందు తుంగతుర్తి ఎన్నికల అధికారి, సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారిల సమక్షంలో ఆరు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులపైన సమీక్షా సమావేశం నిర్వహించారు. 24 గంటల్లోగా పోలింగ్ కేంద్రాలలో మరుగుదొడ్లు, మంచినీరు, కరెంట్ సదుపాయాలతో పాటు వీల్‌చైర్లు, తదితర సదుపాయాలను వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. సూర్యాపేట జిల్లాకు 780 వీల్‌చైర్లు వచ్చాయన్నారు. వీటిని వివిధ పోలింగ్ కేంద్రాలకు అతి త్వరలోనే పంపుతామని అన్నారు. వీటి పూర్తి బాధ్యత ఎంపిడిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులది అని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ అభివృద్ధికి రూపం ఉత్తముడే

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ అభివృద్ధికి రూపమిచ్చిన వ్యక్తి ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైల్వే జోనల్ మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని బూరుగడ్డ మాచారం గ్రామాల బూత్ కమిటి నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడుతూ గ్రామంలోని వేణుగోపాల ఆదివరాహ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని నాటి కాంగ్రెస్ హాయంలో రూ.1 కోటి 45 లక్షలతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే బూరుగడ్డ సమీప గ్రామాలకు విద్యుత్ సమస్య లేకుండా 11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏరా ్పటు చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు, పాఠశాలలకు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం నిధులిచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే అనా ్నరు. కాంగ్రెస్ పార్టీతోనే అని ్న వర్గాల ప్రజలకు, రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటువేసి ఉత్తమ్‌కురెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ ఈడ్పుగంటి సుబ్బారావు, టిపిసిసి ప్రతినిధి అల ్లం ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, ఎంపిటిసి సందీప్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, సింగిల్ వి ండో వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, శివరాంయాదవ్, చెనగాని బాలకృష్ణ, ఎరగాని భిక్ష ం, గడ్డం నాగయ ్యయాదవ్, ఎరగాని గురవయ్య, నర్సింహా రావు, సైదులు, గడ్డం సత ్యం, వెంకన్న, వీరబాబు, చిమట సైదులు, గూడెపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలేర్లు పాలకులను తేల్చుకుందాం రండి

### – రాజకీయ నినాదం పోస్టర్ ఆవిష్కరణ

**మునుగోడు అక్టోబర్ 30 ప్రభాతవార్త**

మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ 1.11.23న మునుగోడు మండలకేంద్రంలో జరిగే సమావేశంలో వాల్ పోస్టర్ మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ప్రధానకార్యదర్శి రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహనీయుల పొలిటికల్‌ఫ్రంట్ మునుగోడు నియోజకవర్గ చైర్మన్ మాల యాదయ య్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంఛార్జ్ మరియు ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు జల్లా వెంకటేష్ మాదిగ, పాలేర్లను పాలకులను తేల్చుకుందాం రండి రాజకీయ నినాదం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు, ఉద్యమ సంఘాలు, మహిళ సంఘాలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఊరెళ్ల వెంకట ఉ దయ కృష్ణ, బిసి సంఘం మండల కార్యదర్శి బొల్లం సైదులుయాదవ్, రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పగిళ్ల సత్యం, ఏర్పుల నర్సింహ, పి.యాదయ్య, అంజయ్య, దశరథ, శ్రీను, సైదులు, శంకరయ్య, తీగల యాదయ్య, బి.భాస్కర్, పీర్ల సత్తయ్యయాదవ్, కట్ట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలకు ఎంపిక

**మోత్కూరు ప్రభాతవార్త:**

67వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పాఠశాలలో జూడో సెలక్షన్స్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఏసీ ఈడిఇఒ కే కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు మోత్కూరు పట్టణం నుండి వివిధ పాఠశాలల పిల్లలు పాల్గొని అనేక బహుమతులు గెలుచుకున్నారు. వారిలో 14సంవత్సరాలు లోపు బాలికలలో 36కేజీ విభాగంలో కనుకు నిధి చెందిన ప్రథమస్థానం సాధించింది. అలాగే 40కేజీల విభాగంలో మన్నే సిరివెన్నెల ప్రథమస్థానం సాధించింది. 17సంవత్సరాల లోపు బాలికల విభాగంలో 44కేజీల భాగంలో కనుకు సిరి చందన ప్రథమస్థానం సాధించింది. అలాగే 19సంవత్సరాలు విభాగంలో 44కేజీల విభాగంలో పరుగుల శివాని ప్రథమస్థానం సాధించింది. 81కేజీ విభాగంలో ఊరమచ్చగిరి ప్రథమస్థానం సాధించాడు. అలాగే 14సంవత్సరాలు లోపు బాలుర విభాగంలో 25కేజీల విభాగంలో బైరు శ్రీమన్ ఎండి జోహాన్ ద్వాతీయ, తృతీయ స్థానాలు సాధించినారు. 35కేజీల విభాగంలో పరుగుల మంగేష్ తృతీయ స్థానం సాధించినాడు 23కేజీల విభాగంలో చందావీణ ద్వితీయ స్థానం సాధించినాడు. అలాగే 45కేజీల విభాగంలో కే వినయ్ తృతీయ స్థానం సాధించాడు. ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన వారు వచ్చేనెల 1వ తేదీ నుంచి మూడవ తేదీ వరకూ వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలలో పాల్గొంటారని జూడో కోచ్ అన్నపు వెంకట్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను స్కూల్ గేమ్స్ సెక్రటరీ డాక్టర్ కే స్టాలిన్ బాబు, జిల్లా జూడో సెక్రటరీ పి బాలరాజు అభినందించారు. ఈ పోటీలకు కోచ్ మేనేజర్‌గా కనకరాజు వ్యవహరించారు.



# పల్లెల్లో ఊపందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

### – సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కెటిఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించాలి

### – ఎంపిపి పడగల మానస

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలంలోని రాళ్లపేట, బస్వాపూర్, చిన్న లింగాపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కెటిఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి కెటిఆర్‌కు గ్రామ గ్రామాన ప్రజలు అండగా ఉన్నారని పేర్కొన్నారు.

**బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు...**

ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లపై ప్రజలకు విశ్వాసం ఉంది: ఎంపిటిసి కోడి అంతయ్య బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా రాళ్లపేట గ్రామంలో కోడి అంతయ్య మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి గ్రామ గ్రామాన ప్రజలందరూ అండగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం జరిగిందని వెల్లడించారు. సంక్షేమానికి ప్రజలందరూ పట్టం కట్టడం ఖాయమని, మంత్రి కెటిఆర్‌కు ప్రజలందరూ వెన్నుదన్నుగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్‌లపై ప్రజలకు విశ్వాసం



ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మని రామలింగారెడ్డి, సర్పంచ్‌లు పర్శ రాములు, అవినాష్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, మండల జనరల్ సెక్రటరీ మదన్, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, ఎఎంసి డైరెక్టర్‌లు మల్లేశం, దేవేందర్, రోజా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకరాపు రవీందర్, రామాగౌడ్, సత్తు రామ్ రెడ్డి, బాలయ్య, మోతే మహేష్, లచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి, రేగుల అనిల్, కొడం సంధ్యారాణి, నాయకులు, కార్యకర్తలున్నారు.

# సిరిసిల్లలో జరిగే బహుజన సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

### – బీఎస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో బీఎస్పీ నాయకుల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం సిరిసిల్లలో జరిగే బిసి సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం నుంచి ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు. బీఎస్పీతోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందని అన్నారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిసిలకు ప్రాధాన్యత ఇస్తూ 75 సీట్లు




కేటాయించిన ఘనత బిఎస్పీ పార్టీదేనని అన్నారు. అగ్ర వర్ణ పార్టీలను విడిచి బహుజన సమాజ్ పార్టీలోకి రావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ములిగే భాస్కర్, శ్యాగ యాదగిరి, మెరుగు రాజు, పొన్నాల నర్సింహులు, ఎడ్ల రాజు, చిట్యాల రమేష్, పొన్నాల రాజు, చిట్యాల మహేష్, ములిగే రాజు, కొమ్మిట వేణు, ఎడ్ల అరవింద్ తదితరులున్నారు.




# పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం

**చండూరు,30అక్టోబర్,ప్రభావార్త:**



చండూరు పట్టణ పద్మశాలి సంఘం రాపోలు నారాయణ అధ్యక్షతన ఈ నెల 28న ఎన్నుకోబడిన నూతన పట్టణ పద్మశాలి కార్యవర్గాన్ని సోమవారం మార్కండేయస్వామి దేవాలయంలో రాపోలు నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.గౌరవాధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న, అధ్యక్షులుగా గుర్రం భిక్షమయ్య,ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి యాదగిరి,కార్యదర్శిగా గంజి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా కర్నాటి మార్కండేయ, చెరిపల్లి అంజయ్య, కోశాధికారిగా చిలుకూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శిగా చిట్టిప్రోలు వెంకటేశం, ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిదంగా కార్యవర్గ సభ్యులుగా కోమటి ఓంకారం, రావిరాల ఓంకారం, రావిరాల శ్రీను, ఏలె సుధాకర్,చెరుపల్లి రమేష్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, చెరిపల్లి కృష్ణయ్య,తిరందాసు గోపాల్, ఆనందం వీరేశం, కలిగికొండ మహేష్,రుద్ర యాదగిరి, ,గంజి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉభయ దేవాలయాల అధ్యక్షులు రావిరాల నగేష్, కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

### – వేములవాడ పట్టణం సుబ్రహ్మణ్యం నగర్‌లో ఆది శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం



**వేములవాడ, ప్రభాతవార్త.**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సుబ్రహ్మణ్యం నగర్‌లో సోమవారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో ఆది శ్రీనివాస్ పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకట స్వామి, రాకేష్ తదితరులున్నారు.

# ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

## భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్

**సూర్యాపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ డిల్లీ నుంచి నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాదికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు, జిల్లా ఎస్ వెంకట్‌రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాకంతో, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్‌రెడ్డి, కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. అనంతరం సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్న్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని, ఒకే గడియారం ఉండాలని అన్నారు. మనకు వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిషన్ ఎస్సీ నాగేశ్వరరావు, డిఎస్‌పీ నాగభూషణం, జెడ్‌సీఈఓ సురేస్‌కుమార్, డిటిడిఓ శంకర్, జిల్లా ఎక్సైజ్ అధికారిని అనిత, నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

### ఇంటిగ్రేడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తాం

### నేటి వరకు రూ.7 కోట్ల 50 లక్షలు సొత్తు స్వాధీనం చేశాం

### రెండు రాష్ట్రాల్లో నిఘా పెంచుతాం.. సూర్యాపేట, పల్నాడు కలెక్టర్లు, ఎస్‌పిలు




**మఠంపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**
తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు సవ్యంగా జరిగే విధంగా అంతర్ రాష్ట్ర జిల్లాలు సూర్యాపేట, పల్నాడు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు వెంకటరావు, శివశంకర్, రాహుల్ హెగ్డే, రవిశంకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని నాగార్జున సిమెంట్, బైసన్ గెస్ట్‌హౌస్‌లో ఇరు రాష్ట్రాల బోర్డర్ జిల్లాల పోలీస్, రెవిన్యూ , ఫారెస్ట్, ఇన్‌కమ్ ట్యాక్స్, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమీక్ష సమావే శం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు సూర్యాపేట జిల్లాలో రూ.7 కోట్ల 50 లక్షలు విలువ చేసే నగదు, బంగారం, లిక్కర్, బెల్లం వంటివి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఇరు రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణ ప్రాంతంలో 5 చెక్‌పోస్టులు, పల్నాడు, ఎన్‌టిఆ ర్ జిల్లాల పరిధిలో 5 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు రెండు రాష్ట్రాలకు కలిపి ఇంటిగ్రేడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇరు రాష్ట్రాల్లో సంబంధాలు ఉన్న లావాదేవీలపై నిఘా పెడతామన్నారు. అనుమానం వస్తే మద్యం, డబ్బు, బంగారం, ఇతర వాటిని వెంటనే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికలరోజు వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సూర్యాపేట జిల్లాలో పోలీసులకు పల్లెమిత్ర వం టి కార్య క్రమా లు చేపడతామని సూర్యాపేట ఎస్‌పి అనా న్నరు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎన్నికల నియమా వళిని తు.చ తప్పక పాటించాలన్నారు. ఈ సమావే శంలో జిల్లా ఫారెస్ట అధికారి సతీష్‌కుమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు, ఇరు జిల్లాల డిఎస్‌పిలు, సిఐలు, ఆర్డీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చీ

# పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలి

### కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే

### పంజాల రామాంజనేయులు గౌడ్ వర్గాన్ని బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు



**భువనగిరి ప్రభాతవార్త:**
భేదాభిప్రాయాలు వ్యక్తిగత అభిప్రాయాలు తగాదాలను విడిచి పార్టీ కోసం పని చేయాలని వ్యక్తుల కన్నా పార్టీ ముఖ్యం అనేది మర్చిపోకూడదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే అన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ హోం మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి ఇంటిలో సమావేశమయ్యారు. భువనగిరి కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించి విఫలమైన బీసీ నేత పంజాల రామాంజనేయులు గౌడ్‌ను ఆయన అనుచర వర్గంతో సమావేశమైయ్యారు. భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి అనిల్ కుమార్ రెడ్డికి అన్ని విధాలుగా సహకరించి గెలిపించాలని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రామాంజనేయులు గౌడ్ ఇతరులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఠాక్రే అన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని కోరారు. సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ.. కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించుకుని తీసుకువచ్చే బాద్యత రామాంజనేయులు గౌడ్‌కు ఉందని, పార్టీ అధికారంలోకి రాగానే మంచి అవకాశాన్ని పార్టీ కల్పిస్తుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతా రామాంజనేయులు గౌడ్, ఆయన అనుచర వర్గాన్ని బుజ్జగించి, కలిసి పని చేయాలని కుంభం, రామాంజనేయులుల మధ్య సయోధ్యను కుదురుచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ రెడ్డి, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, శ్యామ్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు

### ఎన్నికల వేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

### కాంగ్రెస్, బీజేపీ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి

### దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర నాయక్

**దేవరకొండ ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం జటవత్ తండాకు చెందిన కాంగ్రెస్ నుంచి 50 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల వేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు అని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయి ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షన అని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడినే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, ఎంపీటీసీ బాధ్య నాయక్, ఎరుకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**
తాను తీసుకున్న రుణం తీర్చేందుకు చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తూ కొదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ సోమవారం తీర్పు వెల్లువరించినట్లు బాధితుని తరపు న్యాయవాది రాధాకృష్ణ మూర్తి తెలిపాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ పట్టణానికి చెందిన గంటా భాస్కర్‌కు రూ.31లక్షల 50వేల అప్పు ఇచ్చాడు. కాగా ఆ చెక్కును మార్చుకునేందకు సత్యనారయణ ప్రయత్నించగా ఆ ఖాతాలో డబ్బులేదని, చెక్కు చెల్లదని బ్యాంక్ అధికారులు నిర్ధారించారు. దీనితో సత్యనారాయణ కోదాడ కోర్టును ఆశ్రయించారు. ఈ సంఘటనపై ఇరు వైపులా వాదనలు విని, సాక్ష్యాధారాలు పరిశీలించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ భాస్కర్ చెల్లని చెక్కు ఇచ్చినట్లు నిర్ధారించారు. దీనితో భాస్కర్‌కు ఒక ఎడాది జైలు శిక్షతో పాటు తీసుకున్న మొత్తానికి రెండురెట్లు(63 లక్షలు) సత్యనారాయణకు చెల్లించాలని తీర్పు వెలువరించారు.